జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 5 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 265 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# అమరావతి అభివృద్ధి కోసం రెండో దశ




**40 నుంచి 45 వేల వేల ఎకరాల భూమిని సేకరించాలని భావిస్తోంది.**

**స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ప్రజల అభిప్రాయాలను తీసుకునే పనిలో ప్రభుత్వం**

**అమరావతిలో కూడా శంషాబాద్ ఎయిర్‌పోర్టు తరహాలో అంతర్జాతీయ విమానాశ్రయం, స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది**

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతికి సంబంధించి భవిష్యత్ ప్రణాళికల్ని సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో అమరావతి అభివృద్ధి కోసం రెండో దశలో 40 నుంచి 45 వేల వేల ఎకరాల భూమిని సేకరించాలని భావిస్తోంది. ఈ భూమిని భూ సమీకరణ ద్వారా, భూసేకరణ ద్వారా తీసుకోవాలా అనే అంశాలను పరిశీలిస్తోంది. స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ప్రజల అభిప్రాయాలను తీసుకునే పనిలో ఉన్నారు. అమరావతిలో కూడా శంషాబాద్ ఎయిర్‌పోర్టు తరహాలో అంతర్జాతీయ విమానాశ్రయం, స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని గుర్తు చేస్తున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం కోసం 5 వేల ఎకరాలు అవసరం అవుతాయన్నారు మంత్రి నారాయణ. పెట్టుబడిదారులు అమరావతికి రావాలంటే 5 వేల ఎకరాలతో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు ఉండాలన్నారు. స్మార్ట్ ఇండస్ట్రీస్ కోసం 2,500 ఎకరాలు, స్పోర్ట్స్ సిటీ కోసం మరో 2,500 ఎకరాలు కేటాయించాల్సి ఉంటుందన్నారు. హైదరాబాద్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు విషయంలో చంద్రబాబు అప్పట్లో దూరదృష్టితో ఆలోచించారన్నారు. అప్పట్లోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు అన్ని వేల ఎకరాలు ఎందుకు బేగంపేటలో ఉన్న ఎయిర్‌పోర్టు చాలదా? అని విమర్శించారన్నారు. అప్పుడు కనుక శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మించకపోతే ఇప్పుడు అక్కడికి వస్తున్న విమానాల్లో పది శాతం కూడా బేగంపేటలో దిగలేవని వ్యాఖ్యానించారు. పెట్టుబడులు రావాలంటే అంతర్జాతీయ విమానాలు దిగేలా ఉండాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అందుకే అమరావతిలోనూ 5,000 ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాలని ప్లాన్ చేశామన్నారు. అమరావతి పరిధిలో ఉన్న పెదకూరపాడు నియోజకవర్గంలో 26,000 ఎకరాలు, తాడికొండ నియోజకవర్గంలోని మూడు గ్రామాల్లో 12,000 ఎకరాలు భూసమీకరణ ద్వారా సేకరించడానికి రైతులు ముందుకు వచ్చారన్నారు మంత్రి నారాయణ. ఈ రెండో విడతలో రాజధాని కోసం భూములు ఇచ్చే రైతులకు మూడేళ్లలో మూడేళ్లలో అభివృద్ధి చేసిన స్థలాలు అప్పగిస్తామన్నారు. రాజధానిలో విద్య, వైద్య సంస్థలకు భూముల రిజిస్ట్రేషన్ ఫీజులో మినహాయింపు ఇవ్వాలని సీఆర్డీఏ నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే మూడేళ్లలో అమరావతి కోర్ క్యాపిటల్ ప్రాంతంలోని అన్ని నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. కోర్ క్యాపిటల్ ఏరియాలో రూ.3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి టెండర్లు ఖరారు చేసిన విషయాన్ని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో స్పోర్ట్స్ సిటీ నిర్మిస్తే ఏడాదికి రెండు మూడు పెద్ద ఈవెంట్లు జరుగుతాయని.. ఇలా దేశ, విదేశాల నుంచి క్రీడాకారులు, ఫ్యాన్స్ వస్తారన్నారు.. అప్పుడు హోటల్స్ కూడా ఏర్పాటవుతాయన్నారు. - మిగతా 3లో



## కుల గణనపై కేంద్రం కీలక నిర్ణయం

- తదుపరి దేశ జనాభా గణన 2027, మార్చి ఒకటి నుంచి ప్రారంభం
- 2026 అక్టోబర్ నుంచే లడఖ్, జమ్ముకశ్మీర్ హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర ప్రాంతాలలో ప్రారంభం
- జనగణనను రెండు దశల్లో నిర్వహించనున్న ప్రభుత్వం
- దేశవ్యాప్తంగా ఉన్న పురుషులు, మహిళల గణాంకాలతో పాటు, వారి కులం, ఉపకులాలపై ప్రభుత్వం సమాచారం సేకరణ



## 'వెన్నుపోటు దినం' సక్సెస్‌పై వైఎస్ జగన్ ట్వీట్

- పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు
- "సంవత్సరం క్రితం చంద్రబాబు అధికారంలోకి వచ్చారు..
- కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కానీ, హామీని కానీ అమలు చేయలేదు
- తనను నమ్మిన రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ద్రోహం చేశారు"

**తాడేపల్లి:**

'వెన్నుపోటు దినం' సక్సెస్‌పై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "సంవత్సరం క్రితం చంద్రబాబు అధికారంలోకి వచ్చారు.. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కానీ, హామీని కానీ అమలు చేయలేదు. తనను నమ్మిన రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ద్రోహం చేశారు" అంటూ వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా నిలదీశారు. "ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా - మిగతా 3లో



## బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద విషాదం

- తొక్కిసలాటలో 10మంది మృతి
- 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్‌లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే.

# మంత్రులు దూకుడు పెంచాలి



- జనంతో మమేకం కావాలి
- ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారు
- ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారు
- ఏడాది పరిపాలన అంతా బాగుందన్నారు
- మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలి
- ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలి
- మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదు
- గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతాం

**అమరావతి**

రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో మంత్రివర్గ సమావేశం సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. ఏడాది పరిపాలన అంతా బాగుందన్నారు. మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పూ చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ - మిగతా 3లో



## వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ ఎవరో రాష్ట్రమంతా తెలుసు

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఏడాది
- వెన్నుపోటు దినం నిర్వహించిన వైసీపీ
- వెన్నుపోటు పదానికి జగనే పేటెంట్ రైట్స్ తీసుకున్నారని షర్మిల ఎద్దేవా
- ప్రతిపక్ష నేతగా జగన్ విఫలమయ్యారని, ఆయన కూడా వెన్నుపోటుదారుడే

వెన్నుపోటు అనే పదానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్.... ఆ పదానికి పేటెంట్ హక్కులు కూడా ఆయనకే దక్కుతాయి" అంటూ ఏపీ కాంగ్రెస్ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో, ఇవాళ వైసీపీ వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించడంపై షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు. వైసీపీ నిర్వహించే 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి ఎలాంటి అర్థం లేదని, రక్త సంబంధాన్ని అడ్డుపెట్టుకొని అవసరాలకు, పాదయాత్రలకు వాడుకొని - మిగతా 3లో

# అమెరికా వర్సెస్ చైనా

## మిక్కీ మౌస్ లలో నేతల వ్యవహారం



**న్యూఢిల్లీ :** చైనా ఆర్థిక, సాంకేతిక వ్యూహాలు అమెరికా ఆధిపత్యాన్ని సవాలు చేయడానికి ఉద్దేశించినవి. దక్షిణ చైనా సముద్రం, బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ వంటి చర్యలు ఈ లక్ష్యంలో భాగం. అయితే, అమెరికా ఆంక్షలు, ఇండో?పసిఫిక్ ఒప్పందాలు చైనాకు సవాళ్లుగా నిలిచాయి. చైనా ఆఫ్రికాలో వాణిజ్య ఆధిపత్యం సాధించినప్పటికీ, పూర్తి విజయం సాధించలేకపోయింది, త్రిశంకు స్వర్గంలా మధ్యలో నిలిచిపోయింది. బ్రిక్స్ దేశాలు డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు కొత్త కరెన్సీ లేదా చెల్లింపు విధానం కోసం చర్చించాయి. 2024లో రష్యా 'ది యూనిట్' అనే బంగారం ఆధారిత కరెన్సీని ప్రదర్శించినప్పటికీ, ఇది అమలులోకి రాలేదు. చైనా?ఇండియా విభేదాలు, ఏకీకృత బ్యాంకు లేకపోవడం వంటి సమస్యలు ఈ ప్రయత్నాన్ని అసాధ్యం చేశాయి. డాలర్ ఇప్పటికీ 58% గ్లోబల్ రిజర్వ్‌లలో ఆధిపత్యం చెలాయిస్తోంది.చైనా దక్షిణ చైనా సముద్రంలో 2016లో ఖఅం తీర్పును తిరస్కరించడం ద్వారా అం తర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించిందని విమర్శలు ఎదుర్కొంది. ఈ తీర్పు చైనా చర్యలను నియంత్రించలేకపోయింది, ఇది చైనా యొక్క 'సినోసెంట్రిక్' లక్ష్యాలను కొనసాగించేలా చేసింది. ఈ వైఫల్యం చైనా అంతర్జాతీయ చట్టపరమైన సవాళ్లను సూచిస్తుంది.చైనా యొక్క భౌగోళిక రాజకీయ లక్ష్యాలు అమెరికాతో పోటీ, బ్రిక్స్ కరెన్సీ, చట్టపరమైన సవాళ్లు పాక్షిక విజయాలు, పాక్షిక వైఫల్యాలతో త్రిశంకు స్వర్గంలా నిలిచిపోయాయి.

**ఇండో పసిఫిక్‌లో చైనా దూకుడు..**

తైవాన్‌ను చైనా తన భూభాగంలో భాగంగా పరిగణిస్తుంది. అయితే తైవాన్ తనను స్వతంత్ర దేశంగా చూస్తోంది. ఈ అంశం దశాబ్దాలుగా చైనా?తైవాన్ మధ్య, అలాగే చైనా?అమెరికా మధ్య ఉద్రిక్తతలకు కారణమైంది. పీట్ హెగ్సెత్ తన ప్రసంగంలో చైనా తైవాన్ చుట్టూ సముద్ర జలాల్లో యుద్ధ విమాన వాహక నౌకలను మోహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవలి సంవత్సరాల్లో, చైనా తైవాన్ సమీపంలో సైనిక విన్యాసాలు, యుద్ధ విమానాల రాకపోకలను పెంచింది. ఇది ఈ ప్రాంతంలో భద్రతా ఆందోళనలను పెంచింది. ఉదాహరణకు, 2024లో చైనా తైవాన్ సమీపంలో రికార్డు స్థాయిలో సైనిక విన్యాసాలు నిర్వహించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్, తైవాన్ అంశం చైనా అంతర్గత వ్యవహారమని, ఇందులో విదేశీ దేశాల జోక్యం అనవసరమని స్పష్టం చేశారు. ఈ స్పందన చైనా "ఒకే చైనా" విధానాన్ని గట్టిగా నొక్కి చెబుతుంది, ఇది తైవాన్‌ను తమ భూభాగంగా చూసే వైఖరిని ప్రతిబింబిస్తుంది.ఇండో?పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడు కేవలం తైవాన్‌కే పరిమితం కాదు. దక్షిణ చైనా సముద్రంలో చైనా ఏకపక్ష చర్యలు, ద్వీపాల నిర్మాణం, సైనికీకరణ వంటివి ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా వంటి దేశాలతో వివాదాలకు దారితీశాయి. హెగ్సెత్ తన ప్రసంగంలో ఈ భౌగోళిక వివాదాలను ప్రస్తావిస్తూ, చైనా ఈ ప్రాంతంలో ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తోందని విమర్శించారు. చైనా యొక్క "బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్" (ఃఖీఎ) ద్వారా ఆర్థిక, వాణిజ్య ఒత్తిళ్లను కూడా ఈ ప్రాంతంలోని దేశాలపై చైనా చేస్తోందని అంతర్జాతీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదనంగా, హెగ్సెత్ పనామా కాలువపై చైనా ఆధిపత్య ప్రయత్నాలను ప్రస్తావించారు. చైనా లాటిన్ అమెరికాలో తన ప్రభావాన్ని పెంచుకోవడానికి పనామా కాలువను ఒక వ్యూహాత్మక సాధనంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు చైనా యొక్క ఆర్థిక, సైనిక విస్తరణ వైఖరిని ఎదుర్కోవడానికి అమెరికా తీసుకుంటున్న చర్యలను సూచిస్తాయి.చైనా దూకుడును అడ్డుకోవడానికి అమెరికా ఇండో?పసిఫిక్ ప్రాంతంలో తన సైనిక, ఆర్థిక సామర్థ్యాలను బలోపేతం చేస్తోంది. హెగ్సెత్ తన ప్రసంగంలో ఈ ప్రాంతంలోని మిత్ర దేశాలైన జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, భారతదేశం వంటి దేశాలతో సహకారాన్ని పెంచడం, రక్షణ వ్యయాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో, ఆసియా?పసిఫిక్ ప్రాంతంలో అమెరికా నాయకత్వంలో ఏర్పడిన సహకారం మరింత బలపడుతోంది. ఈ కూటమి చైనా యొక్క ఆధిపత్య ధోరణులను అడ్డుకోవడానికి కీలక పాత్ర పోషిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా తైవాన్‌కు ఆయుధాల సరఫరా, సైనిక శిక్షణను కొనసాగిస్తోంది, ఇది చైనాకు కోపం తెప్పిస్తోంది.చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్, అమెరికా తైవాన్‌కు ఆయుధాల సరఫరా, సైనిక సంబంధాలను నిలిపివేయాలని హెచ్చరించారు. "నిప్పుతో ఆడుకోవద్దు" అనే వ్యాఖ్య చైనా యొక్క గట్టి వైఖరిని, ఈ అంశంలో ఎట్టి రాజీ లేని స్థితిని సూచిస్తుంది. ఈ ఉద్రిక్తతలు భవిష్యత్తులో సైనిక ఘర్షణలకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇండో?పసిఫిక్ ప్రాంతంలో అమెరికా?చైనా మధ్య ఈ ఉద్రిక్తతలు కేవలం రాజకీయ, సైనిక సమస్యలకే పరిమితం కాక, ఆర్థిక, వాణిజ్య రంగాలపై కూడా ప్రభావం చూపవచ్చు. చైనా ఆర్థిక ఒత్తిళ్లు, వాణిజ్య ఆంక్షలు ఈ ప్రాంతంలోని దేశాల ఆర్థిక స్థిరత్వాన్ని ప్రభావితం చేయవచ్చు. అదే సమయంలో, అమెరికా యొక్క సైనిక బలోపేతం, మిత్ర దేశాలతో సహకారం ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడేందుకు కీలకం.

# 4,302కు చేరిన కొవిడ్ కేసులు..

## 24 గంటల్లో ఏడుగురు మృతి



**న్యూఢిల్లీ:** దేశంలో మరోసారి కొవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కొవిడ్ యాక్టివ్ కేసుల సంఖ్య 4,302కు చేరినట్టు కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో ఏడుగురు మృతి చెందినట్టు సమాచారం. వీరిలో ముగ్గురు 22-27 ఏళ్ల మధ్యలో ఉన్నారని, వీరిలో శ్వాస సంబంధిత సమస్యలు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు. మహారాష్ట్రలో 4, తమిళనాడు, ఢిల్లీలో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. కొవిడ్ యాక్టివ్ కేసుల్లో ముందున్న కేరళలో తాజాగా 43 కేసులు వెలుగుచూడటంతో మొత్తం కేసుల సంఖ్య 1,373కు చేరింది. పశ్చిమబెంగాల్‌లో కొత్తగా 60 కేసులు నమోదై 432కు చేరుకున్నాయి. ఢిల్లీలో కొత్తగా 64 కేసులు నమోదై 457కు చేరింది. గత కరోనా మహమ్మారి సమయంలో తీవ్ర ప్రభావం కనిపించిన మహారాష్ట్రలో కొత్తగా 16 యాక్టివ్ కేసులు నమోదు కావడంతో మొత్తం కేసుల సంఖ్య 510కి చేరింది. వ్యాధి లక్షణాలు కనిపించిన వారిలో సబ్‌వేరియంట్స్ ఎల్.7, ఎన్‌బీ.1.8.1లు వేరియంట్లుగా గుర్తించామని, అయితే ఇవి ఆందోళన కలిగించే వేరియంట్లా కాదా అనేది మానిటర్ చేస్తున్నామని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల తెలిపింది. కాగా, కొత్త సబ్ వేరియంట్లు వెలుగుచూస్తున్నప్పటికీ జేఎన్-1 వేరియంట్ ఎక్కువ మందిలో కనిపిస్తోందని, 53 శాతం పాజిటివ్ కేసుల్లో ఈ వేరియంట్ కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్‌లో తమిళనాడులో ఎన్‌బీ.1.8.1 వేరియంట్ కనిపించగా, ఈ నెల ప్రారంభంలో గుజరాత్‌లో నాలుగు కేసుల్లో ఎల్ఎఫ్.7 ఉన్నట్టు గుర్తించారు. ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, రద్దీ ప్రాంతాల్లో మాస్కులు ధరించాలని, శ్వాససంబంధిత ఇబ్బందులు, గొంతు సమస్యలు, జీర్ణాశయంలో ఇబ్బందులు ఉంటే సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని రాష్ట్రాలకు కేంద్ర సూచనలిస్తోంది.

# పాక్‌కు ఆసియా అభివృద్ధి బ్యాంక్ రుణసాయం

పాకిస్థాన్‌కు ఆసియా అభివృద్ధి బ్యాంక్ 800 మిలియన్ డాలర్ల రుణం మంజూరు చేయడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. పాక్ సైనిక వ్యయం కోసం నిధులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసింది. జూన్ 3న ఈ ప్యాకేజీకి ఆమోదం లభించింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' తో గట్టిగా బదులు తీర్చుకుంది. ఆ నేపథ్యంలో రెండుదేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. తరుణంలో పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) మంజూరయ్యాయి. ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని.. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని భారత ప్రభుత్వం కోరిన సంగతి తెలిసిందే.



### బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద విషాదం



బెంగళూరు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్‌లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్.. ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. తొక్కిసలాట ఘటనతో ఆర్సీబీ క్రీడాకారులకు సన్మాన కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. చిన్నస్వామి స్టేడియంవైపు వెళ్లే మెట్రో, ఇతర వాహనాలను నిలిపివేశారు.

**బెంగళూరు విమానాశ్రయంలో ఘనస్వాగతం..**

ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి వెల్‌కమ్ చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

### కుల గణనపై కేంద్రం కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ:** జనాభా లెక్కలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ లెక్కలు దేశాభివృద్ధికి పలు విధాలుగా దోహదపడనున్నాయి. తదుపరి దేశ జనాభా గణన 2027, మార్చి ఒకటి నుంచి ప్రారంభం కానున్నదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీనిలో కుల గణనతో పాటు కీలకమైన సామాజిక, ఆర్థిక వివరాలను సేకరించనున్నారు. ఈ జనాభా గణన 2026 అక్టోబర్ నుంచే లడఖ్, జమ్ముకశ్మీర్ హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర ప్రాంతాలలో ప్రారంభం కానుంది. జనగణనను రెండు దశల్లో నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పురుషులు, మహిళల గణాంకాలతో పాటు, వారి కులం, ఉపకులాలపై ప్రభుత్వం సమాచారం సేకరించనుంది. కులాల వారీగా జనాభా గణన చేయడం వలన ఎవరెవరికి వాస్తవంగా సరైన అవకాశాలు లభిస్తున్నాయో, ఎవరు ఇంకా వెనుకబడి ఉన్నారో లాంటి విషయాలు వెల్లడి కానున్నాయి. విద్య, ఉపాధి, ఆరోగ్యం, ప్రభుత్వ సహాయాలు తదితర అంశాల్లో సమానత్వాన్ని తీసుకొచ్చేందుకు ఇది ఎంతో కీలకంగా మారనుంది. దీని ఆధారంగానే ప్రభుత్వం విధానాలను రూపొందించాల్సి ఉంటుంది. కుల గణనకు పలు రాజకీయ పార్టీలు మద్దతునిస్తున్నాయి. దేశంలో చివరిసారి అధికారికంగా కులాల వారీగా జనాభా గణన 1931లో చేపట్టారు. ఆ తర్వాత 1941లో మళ్లీ చేయాలనుకున్నా, రెండో ప్రపంచ యుద్ధం కారణంగా కుల గణన నిర్వహించలేకపోయారు. దీంతో నాటి గణనలే ఇప్పటికీ రిఫరెన్స్ పాయింట్‌గా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ హయాంలో 2011లో కుల గణన జరిగింది. అయితే ఇది పూర్తి వివరాలతో బయటకు రాలేదు. 1948 జనాభా చట్టం ప్రకారం వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచాలి. ఈ కారణంగానే నాటి గణాంకాలపై స్పష్టత రాలేదు.

### జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు




**న్యూఢిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జులై 21వ తేదీ నుంచి ఆగష్టు 12వ తేదీ దాకా సెషన్ ఉంటుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు బుధవారం ప్రకటించారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఇండియా కూటమి డిమాండ్ చేస్తున్న వేళ.. వర్షాకాల సమావేశాల తేదీలను కేంద్రం ప్రకటించడం గమనార్హం. ఈ ఏడాది పార్లమెంట్ తొలి సమావేశం.. జనవరి 31వ తేదీన బడ్జెట్ సెషన్‌తో ప్రారంభమైంది. కాస్త విరామంతో రెండు దఫాలుగా బడ్జెట్ సమావేశాలు జరిగాయి. ఏప్రిల్ 4వ తేదీన లోక్‌సభ, రాజ్యసభల నిరవధిక వాయిదాతో ఈ ఏడాది పార్లమెంట్‌కు తొలి సమావేశాలు(బడ్జెట్) జరిగాయి.

### కుప్పకూలిన మూడంతస్తుల భవనం

**న్యూఢిల్లీ, జూన్ 04:** దేశ రాజధాని న్యూఢిల్లీలోని రోహిణి సెక్టర్ 7లో మూడంతస్తుల భవనం బుధవారం కుప్పకూలింది. ఈ ఘటనలో పలువురు వ్యక్తులు భవనం కింద శిథిలాల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై సమాచారం అందగానే ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు, నగర పాలక సంస్థ సిబ్బంది హుటిహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఈ భవనం కుప్పకూలిన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ ఘటనపై సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ పరాస్ మాట్లాడుతూ.. శిథిలాల కింద చాలా మంది చిక్కుకుని ఉండవచ్చుని అభిప్రాయపడ్డారు. ఈ రోజు సాయంత్రం 4.00 గంటలకు అగ్నిమాపక సిబ్బందికి ఈ భవనం కూలినట్లు సమాచారం అందిందని.. దీంతో వారంతా ఘటన స్థలానికి కొన్ని నిమిషాల వ్యవధిలోనే చేరుకున్నారని ఉన్నతాధికారులు వివరించారు.

# బెజవాడలో భారంగా అద్దెలు



**విజయవాడ :** అభివృద్ధి ఉండదు.. ఉద్యోగాలు, ఉపాధి మార్గాలు పెద్దగా ఉండవు...హైదరాబాద్ స్థాయి నగరం కూడా కాకున్నావిజయవాడ నగరంలో అద్దెలు మాత్రం ఆకాశాన్ని అంటుతాయి. గత పదేళ్లలో నగరంలో చెప్పుకోదగ్గ మార్పులేమి జరగక పోయినా అద్దెల భారం మాత్రం ఏటేటా పెరుగుతూనే ఉంది.ఏపీలో మిగిలిన నగరాలతో పోలిస్తే విజయవాడలో అద్దెల భారం అధికంగా ఉంటుంది. దీనికి 2015లో హైదరాబాద్ నుంచి పాలనా వ్యవహారాలను ఏపీకి తరలించాలనే నిర్ణయంతో విజయవాడలో అద్దెల భారం మొదలైంది. అన్ని ప్రభుత్వ శాఖలు, హెచ్ఓడీల నుంచి వేల సంఖ్యలో ఉద్యోగులు విజయవాడకు తరలి వచ్చారు. కుటుంబాలను వదిలి రాలేని వారికి ఇప్పటికీ ప్రభుత్వమే గెస్ట్ హౌస్ సదుపాయాలను కల్పించి మరీ పని చేయించుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రభుత్వమే హెచ్ఆర్ఏ చెల్లిస్తోంది. వారి హోదా, ఉద్యోగాన్ని బట్టి అద్దె చెల్లింపు ఉంటోంది. ఆలిండియా సర్వీస్ అధికారులకు ప్రతి నెల రూ.40వేలకు పైగా అద్దె చెల్లిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు క్యాడర్‌ను బట్టి సగటున రూ.10వేల నుంచి రూ.30వేల వరకు నివాస సదుపాయం కోసం ప్రభుత్వం నుంచి భత్యం లభిస్తుంది.రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ పరిసర ప్రాంతాల్లో రాజధాని ఏర్పాటు అవుతుందనే ప్రచారంతో రియల్ ఎస్టేట్ పెద్ద ఎత్తున నడిచింది. 2014లో విజయవాడకు అవతలి వైపు కృష్ణా తీరంలో అమరావతిని ప్రకటించారు. 2015 జూన్‌లో ఉద్యోగులు అమరావతికి తరలించాలని అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. 2016 జూన్ నుంచి ప్రభుత్వ కార్యాలయాల తరలింపు మొదలైంది.హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ఉద్యోగుల కుటంబాలు తరలి రావడంతో ఓ దశలో విజయవాడలో నివాస గృహాలకు కొరత కూడా ఏర్పడింది. స్కూళ్లు, కాలేజీలకు అనువైన ప్రాంతాల్లో నివాస ప్రాంతాల్లో అద్దెలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంతో సమానంతో అలవెన్సులను చెల్లించడానికి సుముఖత వ్యక్తం చేయడంతో ఇంటి అద్దెలు పెరిగిపోయాయి. టూ బెడ్ రూమ్ ఫ్లాట్ అద్దెను కనీసం రూ.18-20వేలుగా నిర్ణయించేశారు. 3 బెడ్ రూమ్ అయితే రూ.30వేలుగా నిర్ణయించారు. ఇంట్లో ఏసీలు, ఫ్యాన్లు, చిమ్నీలు, ఇంటీరియర్ బాగున్న ఫ్లాట్లకు రూ.35-40వేలకు తక్కువగా లభించేవి కాదు. ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వమే హెచ్ఆర్ఏ చెల్లిస్తుండటంతో వారిపై ఈ భారం లేదు. ప్రభుత్వ ఉద్యోగులను దృష్టిలో ఉంచుకుని పెంచిన అద్దెలతో మిగిలిన వారికి శాపంగా మారింది.ఇంటి అద్దెల భారం ప్రధానంగా వేతనాలపై ఆధారపడిన మధ్య తరగతిపైనే పడింది. గత పదేళ్లలో అద్దెల భారం పెరుగుతున్న విషయాన్ని ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోలేదు. విజయవాడలో ఐటీ ఆధారిత పరిశ్రమలు, సర్వీస్ సెక్టార్ ద్వారా లభించే ఉపాధి అవకాశాలు ఉండవు.2019లో రాజధాని నిర్మాణ పనులు నిలిచి పోవడంతో అమరావతి నిర్మాణ పనుల కోసం వచ్చిన ఇంజనీర్లు, కన్సల్టెంట్లు స్వస్థలాలకు వెళ్లిపోయారు. ఓ దశలో అద్దెల్ని తగ్గించుకోవాల్సి వచ్చింది. కోవిడ్ మొదటి దశలో చాలా మంది స్వస్థలాలకు వెళ్లిపోయారు. ఇది కూడా విజయవాడ పరిసర ప్రాంతాల్లో నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం చూపింది.కోవిడ్‌లో చాలా మంది వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం రావడంతో అద్దెలను కొంత మేరకు తగ్గించినా అవి మెల్లగా మునుపటి స్థితికి చేరుకున్నాయి. ప్రస్తుతం మళ్లీ అమరావతి పనులు ప్రారంభం కావడంతో విజయవాడతో పాటు తాడేపల్లిలో కళ్లు చెదిరేలా అద్దెలు వసూలు చేస్తున్నారు. కొత్త ఫ్లాట్లకు కనీసం రూ.25వేలు తగ్గకుండా రెంట్ వసూలు చేస్తున్నారు.ప్రైవేట్ రంగంలో పనిచేసే వారు కనీసం నెలకు రూ. లక్ష రుపాయల వేతనం ఉంటే తప్ప అద్దెల భారాన్ని మోయలేని పరిస్థితి విజయవాడలో ఉంది.ఏపీలో ప్రధానంగా గత ఐదేళ్లలో నిర్మాణ పనులు పూర్తైన భవనాల విషయంలో అంచనాలకు మించి వ్యయాన్ని భరించాల్సి వచ్చినందునే అద్దెలు పెంచాల్సి వచ్చిందని బిల్డర్లు చెబుతున్నారు. 2020-22 మధ్య కాలంలో 30టన్నుల ఇసుక ఖరీదు రూ.50వేల వరకు ఉండేదని, భవన నిర్మాణంలో వినియోగించే స్టీల్, సిమెంట్, శానిటరీ, ఇంటీరియర్ వంటి వాటి ధరల్లో అంచనాలకు వాస్తవానికి మధ్య 35-40శాతం తేడాలు వచ్చాయని చెబుతున్నారు.పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు కూడా వచ్చే పరిస్థితులు లేనందునే చాలా చోట్ల అద్దెలకు ఇస్తున్నట్టు బిల్డర్లు వివరించారు. చిన్న, మధ్య తరహా బిల్డర్లు ధరల భారం వల్ల తీవ్రంగా నష్టపోయారని, అద్దెల పెరుగుదలకు ఇది కూడా కారణమని విజయవాడకు చెందిన బిల్డర్ రాజేంద్ర వివరించారు.విజయవాడ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చిత వాతావరణంతో ఫ్లాట్ల అమ్మకాలు కూడా వేగంగా జరగడం లేదు. ఉద్యోగులు, ఉన్నత ఆదాయ వర్గాల్లో విజయవాడలో రియల్ ఎస్టేట్ మీద పెట్టుబడులు పెట్టడంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి. రాజకీయంగా ఎప్పుడు ఏమి జరుగుతుందోననే ఆందోళన పెట్టుబడులపై ప్రభావం చూపిస్తోంది. ఐదేళ్ల తర్వాత ఏమి జరుగుతుందోననే ఆందోళన నేపథ్యంలో అమ్మకాలు, కొనుగోళ్లలో స్పీడ్ తగ్గింది.

# ఇక ఇంటినుంచే కరెంట్ బిల్లులు

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. ఇకపై ప్రజలు కరెంట్ బిల్లుల్ని చాలా సులభంగా కట్టేయొచ్చు. విద్యుత్ బిల్లులు కట్టేందుకు విద్యుత్ శాఖ కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇకపై జస్ట్ క్యూఆర్ కోడ్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చు. ఈ విధానం జూన్ నెల నుంచి వినియోగదారులకు అందుబాటులోకి వచ్చింది. గతంలో ఫోన్ పే, గూగుల్ పే వంటి వాటి ద్వారా కరెంట్ బిల్లులు కట్టే విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ క్రమంలో ప్రజలు బిల్లులు కట్టడానికి మళ్ళీ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చింది. తాజాగా ఈ సమస్యను అధిగమించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని తీసుకొచ్చారు.క్యూఆర్ కోడ్ ద్వారా బిల్లులు చెల్లించే విధానం వల్ల ప్రజలకు చాలా సులువు అంటున్నారు. ఈ నెలలో జారీ చేస్తున్న విద్యుత్ బిల్లుల్లో క్యూఆర్ కోడ్ ఉంటుంది.. ఆ కోడ్‌ను ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి యాప్‌ల ద్వారా స్కాన్ చేయాలి. వెంటనే బిల్లు మొత్తం కనిపిస్తుంది.. వినియోగదారుడు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం పాస్‌వర్డ్ ఎంటర్ చేసి ఓకే చేస్తే బిల్లు చెల్లింపు పూర్తవుతుంది. ఈ సరికొత్త విధానం ప్రభుత్వ సర్వీసులకు వర్తించదని తెలుస్తోంది. బకాయిలు ఉన్న వినియోగదారులకు కూడా ఈ అవకాశం ఉండదని అధికారులు చెబుతున్నారు. అలాగే గత నెల బిల్లు చెల్లించకపోతే.. ఈ నెల బిల్లులో క్యూఆర్ కోడ్ కనిపించదంటున్నారు అధికారులు.ఈ క్యూఆర్ కోడ్‌తో ప్రజలకు విద్యుత్ సేవలను మరింత చేరువ చేసేందుకు.. ఈ కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చామని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ సర్వీసులు మినహా అన్ని ప్రైవేటు సర్వీసులకు ఈ విధానం వర్తిస్తుంది.. బిల్లులు ఎలా చెల్లించాలో బిల్లు రీడర్స్ వినియోగదారులకు అవగాహన కల్పిస్తారు. క్యూఆర్ కోడ్ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లించడం చాలా సులువుగా ఉందని వినియోగదారులు అంటున్నారు. ఫోన్‌పేలో డబ్బులు ఉంటే ఎప్పుడైనా బిల్లు చెల్లించవచ్చని.. దీని ద్వారా సమయం ఆదా అవుతుందంటున్నారు. బిల్లు చెల్లింపు కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం కూడా ఉండదంటున్నారు.

విద్యుత్ సేవలు వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు క్యూఆర్‌కోడ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చాము అంటున్నారు అధికారులు. కరెంట్ బిల్లులు ఎలా చెల్లించాలో బిల్లు రీడర్స్ వినియోగాదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మొత్తం మీద ఇకపై కరెంట్ బిల్లులు చెల్లించడం చాలా ఈజీ అయ్యింది. సింపుల్‌గా కరెంట్ బిల్లుపై ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే సరిపోతుంది. ఇక ఎక్కడికి వెళ్లాల్సిన పని ఉండదు.. చక్కగా ఇంట్లో కూర్చుని కరెంట్ బిల్లుల్ని ప్రతి నెలా చెల్లించొచ్చు

# జగన్ అప్పుడే తొందరా...



**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ తొందరపడుతున్నారా? కూటమి ప్రభుత్వానికి వెసులుబాటు కల్పిస్తున్నారా? అంటే అవుననే అనిపిస్తుంది. జగన్ ఎన్నికలు పూర్తయి ఏడాది గడవక ముందే ఉద్యమాలు, పోరాటాలు అంటూ దిగడం, ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం పట్ల కొంత పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఇంత త్వరగా ఆందోళనలు చేపట్టి రోడ్డు మీదకు వెళితే జనం నుంచి రెస్పాన్స్ వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని అలెర్ట్ చేసినట్లే అవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇంత తొందరెందుకు? కనీసం రెండేళ్ల పాటు అయినా ప్రభుత్వానికి కనీసం కొంత వెసులుబాటు ఇచ్చి ఉంటే అది అడ్వాంటేజీగా వైసీపీకి మారేదని అంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు. జగన్ నేరుగా రోడ్డు మీదకు రాకపోయినప్పటికీ ఎన్నికల ఫలితాలు వచ్చిన ఆరు నెలలు మాత్రం మౌనంగా ఉన్నారు. తర్వాత అనేక పథకాలను అమలు చేయడం లేదంటూ ఆందోళనకు దిగారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ తో పాటు రైతులకు పెట్టుబడి సాయం, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వంటి అనేక అంశాలపై ఆయన పిలుపు నిచ్చారు. పార్టీ నేతలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కలెక్టర్లకు వినతి పత్రాలను అందించారు. అయితే దాని వల్ల ఉపయోగం ఏం కనిపించ లేదని వైసీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల నుంచి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ని కార్యక్రమాలను నిర్వహించినా వెళ్లిపోవడం ఆగడం లేదు. అనేక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు వైసీపీ కోల్పోవాల్సి వచ్చింది.పొరుగున ఉన్న తెలంగాణలో చూసుకుంటే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు రావడం లేదు. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఇంకా పోరాటాలు, ఉద్యమాలంటూ హంగామా చేయడం లేదు. ప్రజలకు ఎవరేంటో తెలుసుకునే కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ తన సన్నిహితులతో అన్నారు. ఏప్రిల్ నెలలో జరిగిన బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో మినహాయించి ఆయన పెద్దగా ప్రభుత్వం పై విమర్శలు చేయడం లేదు. ప్రజల్లో అధికార పార్టీ పట్ల వ్యతిరేకత బాగా పెరిగిన తర్వాత బయటకు రావాలని కేసీఆర్ భావిస్తున్నారు. అప్పుడే పార్టీకి రాజకీయంగా లాభం చేకూరుతుందని కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే ఆయన ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. కానీ తెలంగాణలో కేసీఆర్ అనుసరించిన వ్యూహాన్ని మాత్రం ఆంధ్రపదేశ్ లో జగన్ అమలు చేయలేకపోతున్నారు. ఎన్నికలు త్వరగా వస్తాయని తొందరపడుతున్నట్లు కనిపిస్తుంది. ఇక ఈ నెల 4వ తేదీన వెన్నుపోటు దినంగా పాటించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, అందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం చేపట్టాలని జగన్ కార్యాచరణ సిద్ధం చేశారు. వెన్నుపోటు దినం సరే.... నీకు వెన్నుపోటు పొడిచి వెళ్లేవారి సంగతిని గురించి పట్టించుకోకుండా, అందుకు గల కారణాలు తెలిసినా మార్పులు చేయకుండా ఉంటే ఏ కార్యక్రమం చేపట్టి ఏం లాభమని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద జగన్ తొందరపడుతూ నేతలను కూడా కంగారు పెడుతున్నట్లే కనిపిస్తుంది. రిజల్ట్ మాత్రం నిల్ అని చెప్పక తప్పదు.

## వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ ఎవరో రాష్ట్రమంతా తెలుసు: షర్మిల

-మొదటిపేజీ తరువాయి

వెన్నుపోటు పొడిచిన చరిత్ర ఎవరిదో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని ఆమె పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి చురకలంటించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంటే, వాటిపై విపక్ష నేతగా పోరాడాల్సిన జగన్ పూర్తిగా విఫలమయ్యారని షర్మిల విమర్శించారు. "ఏడాది కాలంగా చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడుస్తుంటే, మళ్లీ అరచేతిలో వైకుంఠం చూపిస్తూ, పథకాలు అమలు చేయకుండా కాకమ్మ కథలు చెబుతుంటే, ప్రజల పక్షాన ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నేత జగన్ అసెంబ్లీకి వెళ్లకుండా, కూటమి హామీలపై గళం విప్పకుండా ఇంట్లో ప్రెస్ మీట్‌లు పెట్టి ప్రతిపక్ష హోదా కోసం మారాం చేయడం కూడా వెన్నుపోటే" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. లిక్కర్ స్కాంకు మీరే ఆద్యులని కూటమి దర్యాప్తు చేస్తుంటే, ఆన్‌లైన్‌లో కాకుండా నగదు రూపంలో జరిగిన మద్యం అమ్మకాలపై అసెంబ్లీ సాక్షిగా విచారణకు సిద్ధమని చెప్పే దమ్ము లేకుండా నిరసనలు చేయడం "దొంగే... దొంగ దొంగ అని అరిచినట్లుంది" అని షర్మిల తప సోదరుడు జగన్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**చంద్రబాబు సర్కార్‌పై నిప్పులు**

ఇక, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను 'ఆంధ్రప్రదేశ్ ప్రజా వంచన దినం'గా షర్మిల అభివర్ణించారు. మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిన రోజు ఇది అని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. "పునర్ నిర్మాణం పేరుతో సంవత్సరం పాటు కాలయాపన చేసి, రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామంటూ ప్రజల చెవుల్లో కాలీఫ్లవర్లు పెట్టారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా గాలికి వదిలేశారు. అప్పుల సాకు చూపి అభివృద్ధి కార్యక్రమాలను అటకెక్కించి, నిధులు లేవంటూ ప్రజా సంక్షేమానికి మంగళం పాడారు" అని షర్మిల విమర్శించారు. కరెంటు బిల్లుల మోత మోగిస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన హామీల ప్రస్తావనే లేదని, ప్రత్యేక హోదా గురించి కేంద్రాన్ని అడిగే ధైర్యం కూడా చంద్రబాబుకు కొరవడిందని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుంటే నోరు మెదపడం లేదని, విశాఖ ఉక్కును కాపాడతామని హామీ ఇచ్చి, 4 వేల మంది కార్మికులను రోడ్డున పడేశారని ఆరోపించారు. వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపి ముస్లింలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు.

## మంత్రులు దూకుడు పెంచాలి..

-మొదటిపేజీ తరువాయి

వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం తెలిపారు.

**క్యాబినెట్ నిర్ణయాలివే..**

సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం
వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, రాయతీల కల్పనకు క్యాబినెట్ ఆమోదం
రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం
కుప్పంలో రూ.8.22 కోట్లు వయబిలిటి గ్యాప్‌ఫండ్ విడుదలకు ఆమోదం
సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే కేబినెట్ ఆమోదం. 1 ఫిబ్రవరి 2025 నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు
248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం
వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ ఆమోదం
పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం
మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదం. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యం కల్పించాలి.

## 'వెన్నుపోటు దినం' సక్సెస్‌పై వైఎస్ జగన్ ట్వీట్

-మొదటిపేజీ తరువాయి

ప్రజలను వెన్నుపోటు పొడిచారు. అందుకే ఈరోజు వెన్నుపోటు దినం కార్యక్రమానికి పిలుపునిచ్చాం. అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ తీవ్ర ఆవేదన, కోపాన్ని వ్యక్తం చేశారు. ఇది కేవలం నిరసన మాత్రమే కాదు.. మోసం చేస్తే మౌనంగా ఉండరనే శక్తివంతమైన సందేశాన్ని ప్రజలు ప్రభుత్వానికి ఇచ్చారు. బాధిత ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీలోని ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ప్రజల న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుంది" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## అమరావతి అభివృద్ధి కోసం రెండో దశ

-మొదటిపేజీ తరువాయి

ఇలా ప్రభుత్వానికి ఊూ పెరుగుతుంది అన్నారు. భూసమీకరణలో తీసుకున్న భూమిలో రైతులకు స్థలాలు కేటాయించగా సీఆర్డీఏకు 25 శాతమే మిగులుతాయన్నారు. ఎయిర్‌పోర్ట్, స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీలకు 10,000 ఎకరాలు కావాలంటే 40,000 ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఉందన్నారు.

## టీటీడీ సద్గమయ..



**తిరుపతి :** విద్యార్థుల కోసం టీటీడీ వినూత్న కార్యక్రమం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. వారిలో మానవతా విలువను పెంపొందించేందుకు 'సద్గమయ' పేరుతో కొత్త కార్యక్రమం చేపట్టనుంది. ఇందుకు సంబంధించి ఓ ప్రకటన విడుదల చేసింది.విద్యార్థుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం వినూత్నమైన కార్యక్రమాన్ని తీసుకురానుంది. దేశ భవిష్యత్తుకు పునాదులైన వారిలో?. హిందూ సనాతన ధర్మం బోధించి నైతిక విలువలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. ఇందుకోసం త్వరలోనే 'సద్గమయ' అనే కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఈ మేరకు టీటీడీ ఓ ప్రకటన విడుదల చేసింది.తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం సోమవారం అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఇందులో 'సద్గమయ' కార్యక్రమంపై చర్చించారు. విద్యార్థులలో సహనం, సానుభూతి, నిజాయితీ, కరుణ, విశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ వంటి అంశాలను పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించాలని సూచించారు. విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండే అంశాలను శిక్షణ షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన ఆదేశించారుముందుగా హెచ్ డి పీపీ కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ కార్యక్రమం ప్రధాన అంశాలను వివరించారు. విద్యార్థులలో నైతికత, వ్యక్తిత్వ వికాసం, సామాజిక సేవ, నైపుణ్యాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల ప్రేమ- ఆప్యాయత- కృతజ్ఞత, కరుణ, సమగ్రతలను పెంపొందించడం వంటి అంశాలను ప్రస్తావించారు. విద్యార్థులను దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని వివరించారు. ఈ కార్యక్రమం మొదటగా టీటీడీ పాఠశాలల విద్యార్థులతో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

## సంపాదకీయం

# ఉక్రెయిన్ దాడి పర్యవసానాలేమిటి?

నాటో కూటమి దేశాలు సృష్టించిన ఉక్రెయిన్ సంక్షోభం అక్షరాలా పదకొండు వందల తొంభై ఆరవ రోజులో ప్రవేశించింది. ఎప్పుడు, ఎలా ముగుస్తుందో తెలియదు. ఆదివారం నాడు రష్యా గడ్డమీద ఆపరేషన్ స్పైడర్ వెబ్ (సాలెగూడు) పేరుతో ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ల దాడిలో భారీ మొత్తంలో నష్టం చేకూర్చినట్లు జెలెన్స్కీ ప్రకటించాడు. దాన్ని ఉగ్రవాద చర్యగా వర్ణించిన రష్యా ప్రతిగా వెంటనే పెద్ద ఎత్తున దాడి చేసింది. ఉక్రెయిన్ చర్య మీద మంగళవారం నాడు ఇది రాసిన సమయానికి అటు డోనాల్డ్ ట్రంప్ వైపు నుంచి ఇటు వ్లదిమిర్ పుతిన్ నుంచి ఎలాంటి స్పందన వెలువడలేదు. దాడి గురించి ఉక్రెయిన్ తమకు ఎలాంటి ముందస్తు సమాచారమూ ఇవ్వలేదనే ఒక్కమాట మాత్రమే అమెరికా అధ్యక్ష భవనం నుంచి వెలువడింది. సోమవారం నాడు టర్కీ నగరమైన ఇస్తాంబుల్‌లో రెండు దేశాల మధ్య యుద్ధ ఖైదీలు, మరణించిన వారి మృతదేహాల మార్పిడికి సంబంధించిన అవగాహన కుదిరింది. మూడు రోజుల పాటు కాల్పుల విరమణ చేస్తామని రష్యా ప్రతిపాదిస్తే బేషరతుగా అంగీకరించాలని ఉక్రెయిన్ చేసిన ప్రతిపాదనను పుతిన్ దూతలు తిరస్కరించారు.పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. రెండు శిబిరాలూ తాజా పరిస్థితికి అనుగుణంగా ఎత్తుగడలను రూపొందించుకొనే కసరత్తులో ఉన్నాయని వేరే చెప్పనవసరం లేదు. బందీల విడుదల గురించి గతంలోనే ఒక అవగాహన కుదిరి అమలు చేశారు, మరోసారి మిగిలిన వారి గురించి చర్చలలో పాల్గొనటానికి ఇరువురికీ అభ్యంతరం ఉండనవసరం లేదు. దానికి ఉక్రెయిన్ జరిపినదాడికీ సంబంధం లేదు. గడచిన మూడున్నరేం డ్లుగా రెండు దేశాల మధ్య ఇలాంటి దాడులు, ప్రతిదాడులూ జరుగుతూనే ఉన్నాయి. అయితే ఆదివారం నాడు ఉక్రెయిన్ జరిపిన దాడికి ఉన్న ప్రాధాన్యతను తక్కువ అంచనా వేయనవసరం లేదు. యుద్ధమన్న తర్వాత రెండు వైపులా నష్టం ఉంటుంది. మూడున్నరేండ్ల రష్యా మిలిటరీ చర్యలో ఉక్రెయిన్ ఇప్పటి వరకు కోల్పోయిన ప్రాంతం, ఇతర వాటితో పోల్చితే ఆది వారం నాటి రష్యా నష్టం పెద్దదేమీ కాదు.ఇక ఇస్తాంబుల్ చర్చల విషయానికి వస్తే జూన్ రెండవ తేదీన ఖైదీల మార్పిడి గురించి తప్ప శాంతి ప్రతిపాదనల మీద ఎలాంటి పురోగతీ లేదు. ఉక్రెయిన్ దాడిని అవకాశంగా తీసుకొని పశ్చిమ దేశాల పండితులు రష్యన్ సామర్థ్యం గురించి కథనాలు వండి వారుస్తున్నారు, ప్రచారదాడికి పూనుకున్నారు. వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న సైబీరియాతో సహా రష్యా భూభాగంలోకి ఉక్రెయిన్ డ్రోన్లను ఎలా పంపింది. ఏక కాలంలో ఐదు వైమానిక స్థావరాల మీద ఎలా దాడి చేసింది అన్నది ఇంకా బహిర్గతం కావాల్సి ఉంది. ఈ పథకాన్ని రచించేందుకు తమకు పద్దెనిమిది నెలలు పట్టిందని జెలెన్స్కీ చెప్పుకున్నప్పటికీ పశ్చిమ దేశాలన్నింటి ఉమ్మడి హస్తం దీనివెనుక లేకుండా ఉక్రెయిన్‌కు అంతసీన్ లేదు. అంతర్గతంగా రష్యాలో కొందరు చేతులు కలిపిన కారణంగానే డ్రోన్ల రవాణా జరిగిందన్నది ప్రాథమిక సమాచారం. రష్యా పత్రిక మాస్కో టైమ్స్ కథనం సారాంశం ఇలా ఉంది. ఉక్రెయిన్ నగరాల మీద బాంబులు వేసేందుకు ఉపయోగించే 41టియు 95, టియు 22 బాంబర్లు, ఏ 50 అనే రాడార్ విమా నాన్ని ధ్వంస చేసినట్లు ఉక్రెయిన్ చెప్పినదాన్ని నిర్ధారించుకోవాల్సి ఉంది. వీటిలో పదికంటే తక్కువే మిలిటరీ సర్వీసులో ఉన్నాయి.మరో రెండింటిని 2024లో ఉపరితలం నుంచి ప్రయోగించే క్షిపణులతో ఉక్రెయిన్ కూల్చివేసింది. మూడున్నర సంవత్సరాలలో ఇది రష్యాకు మూడవ పెద్ద దెబ్బ. ఈ రకం విమానాలను ఇప్పుడు రష్యా ఉత్పత్తి చేయటం లేదు. టియు 160 రకం బాంబర్లు గాక ఇవి ఒకే సారి 16క్షిపణులను రెండు వేల కిలోమీటర్ల దూరం మోసుకుపోగలవు. ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో అనేక విమానాలకు నిప్పంటుకున్నట్లు, ఆర్పివేసినట్లు, ఎలాంటి మరణాలు లేవని, అనుమానితులను అరెస్టు చేసినట్లు రష్యన్ రక్షణ మంత్రిత్వశాఖ నిర్ధారించింది. రష్యా వ్యూహాత్మక బాంబర్లలో 34శాతాన్ని ధ్వంసం చేశామని వాటి నష్టం 7 బిలియన్ డాలర్లని ఉక్రెయిన్ భద్రతా సంస్థలు చెప్పాయి. ఉపగ్రహ చిత్రాల ఆధారంగా విశ్లేషించిన వారు మొత్తం 13 విమానాలు నాశనం లేదా దెబ్బతినట్లు చెప్పారు. ఎనిమిదని వాషింగ్టన్ డిసికి చెందిన నిపుణుడు క్రిస్ బిగ్గర్స్ ఎక్స్‌లో పోస్టు చేశాడు.మరోచోట ఐదు అని ఉక్రెయిన్ ఓకో హౌరా గ్రూపు విశ్లేషకులు పేర్కొన్నారు. చెక్క పెట్టెల్లో117 డ్రోన్లను ఉంచి రష్యా ట్రక్కులలోనే రహస్యంగా తరలించామని, రిమోట్ కంట్రోలుతో చెక్క పెట్టెల మూతలను తొలగించి డ్రోన్లతో దాడి చేసినట్లు ఉక్రెయిన్ పేర్కొన్నది. వైమానిక కేంద్రాల సమీపం నుంచి వాటిని ప్రయోగించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వశాఖ చెప్పింది.ఒక వైమానిక కేంద్రం ఉక్రెయిన్ నుంచి సైబీరియాలో 4,300 కిలోమీటర్లు, మరొకటి 1,900కి.మీ దూరంలో ఉంది. మూడు కేంద్రాల మీద జరిగిన దాడిని తిప్పికొట్టిన్లు పేర్కొన్నది. పర్యవసానాలు, రష్యన్ మిలిటరీ సామర్ధ్యాన్ని అంచనా వేయటం ఈ దశలో కష్టం. ఇదీ మాస్కో టైమ్స్ మరుసటి రోజు విశ్లేషణ. ఉక్రెయిన్ దాడి మీద రష్యా ఎలా స్పందిస్తుందోనని ప్రపంచమంతా ఎదురు చూస్తున్నది. అది అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ మీద ఆధారపడి ఉంటుందన్నది ఒక తర్కం. తాను అధికారానికి వచ్చిన 24 గంటల్లోనే పరిష్కరిస్తానని చెప్పిన సంగతి తెలిసిందే. ఫారిన్ పోలిసీ అనే పత్రిక సిఐఏలో రష్యా గురించి విశ్లేషణ చేసిన మాజీ డైరెక్టర్ జార్జి బీబీతో మాట్లాడింది. పరిస్థితిని సాధారణ స్థాయికి తీసుకురావాల్సింది డోనాల్డ్ ట్రంప్ అని బీబీ చెప్పాడు. ఉక్రెయిన్ దాడి మీడియా ప్రత్యేకించి పశ్చిమదేశాల దృష్టిని పెద్దగా ఆకర్షించవచ్చు, రష్యా మీద పెద్ద ప్రభావం చూపుతుందని అనుకోవటం లేదు, దాని సామర్ధ్యాన్ని దెబ్బతీయదని, రెండు దేశాల మధ్య పెద్ద మార్పులు తెస్తుందని అనుకోవటం లేదన్నాడు. రష్యన్ మిలిటరీ వైమానిక, పెద్దడ్రోన్ల దాడిని ఎలా ఎదుర్కోవాలా అన్నదాని మీదే భద్రత గురించి దృష్టి సారించింది తప్ప భూమి మీద నుంచి డ్రోన్లను ప్రయోగించి దెబ్బతీసే ఎత్తుగడల గురించి కేంద్రీకరించలేదన్నది ప్రాథమికంగా కనిపిస్తున్నది.తక్కువ ఎత్తులో సమీపం నుంచి దాడి చేసే చిన్న డ్రోన్ల గురించి దృష్టి సారించలేదు. ఇది ఒక్క రష్యాకే కాదు యావత్ ప్రపంచానికి ఒక మిలిటరీ గుణపాఠం. ఎలాంటి అనుమానం కలగకుండా రష్యన్ డ్రైవర్లు వాటిని ట్రక్కులలో వైమానిక స్థావరాల వద్దకు తీసుకు వెళ్ల గలిగారు. మాస్కోలోని ప్రధాన గూఢచార కార్యాలయం సమీపం నుంచే స్పైడర్‌వెబ్ కమాండ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రిమోట్ కంట్రోలతో పని చేయించారని చెబుతున్నారు, నిర్ధారించుకోవాల్సి ఉంది. ఈ దాడి కారణంగా రెండు దేశాల చర్చల క్రమంలో మార్పు రాదని మరుసటి రోజే జరిగిన సమావేశం వెల్లడించింది. అయితే దీనికి, ఎవరికి వారు వేసే ఎత్తుగడలకు సంబంధం ఉండదు. ఈ దాడి తర్వాత పుతిన్‌పై ట్రంప్ పట్టు పెరుగుతుందని కొందరు భావిస్తున్నారు. ఇప్పటి వరకు రష్యాకు అనుకూలంగా పరిస్థితి ఉందని వేసిన అంచనాలను సవరించుకోవాలని సూచిస్తున్నారు. అందువలన రష్యా డిమాండ్ చేస్తున్న షరతులతో ఒప్పందానికి అంగీకరించే అవకాశం ఉండదని సూత్రీకరిస్తున్నారు. ఇంతకుముందే ఆ షరతులకు ట్రంప్ అంగీకరించలేదని, ఇప్పుడు మరింతగా వైఖరి గట్టిపడుతుందని అంటున్నారు. దాడికి ముందే గత కొద్ది రోజులుగా రష్యా మీద మరింత కఠిన వైఖరి తీసుకోవాలని, ఆంక్షల తీవ్రతను పెంచాలనే వత్తిడి ట్రంప్ మీద వస్తున్నది, ఐరోపా దేశాలు బహిరంగంగానే చెప్పాయి. పుతిన్ స్వయంగా కాల్పుల విరమణకు అంగీకరించకపోతే కొత్త ఆంక్షలను అమలు జరుపుతామనే సందేశాన్ని పంపగలదని విశ్లేషకులు చెబుతున్నారు. కొద్ది వారాల క్రితం ట్రంప్ తన ఓవల్ కార్యాలయంలో జెలెన్స్కీతో మాట్లాడుతూ ప్రయో గించటానికి తురుపుముక్కలేవీ లేవని చెప్పిన సంగతి తెలిసిందే. నాటో ప్రధాన కార్యాలయంలో అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్ ఫిబ్రవరిలో మాట్లాడుతూ 2014కు ముందు కలిగి ఉన్న ప్రాంతాలన్నీ తిరిగి వస్తాయని ఉక్రెయిన్ భావించటం వాస్తవ విరుద్ధమన్నాడు. ఇప్పుడు ధ్వంసం చేశామని చెబుతున్న ఫైటర్‌లు రష్యా దగ్గర ఉన్నవాటిలో ఒక చిన్న భాగమే. రష్యా మిలిటరీ బలగంతో పోల్చితే ఉక్రెయిన్ ఏ మాత్రం పోల్చటానికి లేదు. అయినప్పటికీ మూడున్నరేండ్లుగా అది నిలిచి ఎదిరిస్తున్నది. కొందరు చెబుతున్నదాని ప్రకారం ఉక్రెయిన్ తన సమాచారం మొత్తాన్ని మైక్రోసాఫ్ట్‌కు తరలించింది. దాని క్లౌడ్ సేవలను ఉపయోగించుకుంది. పలు పశ్చిమ దేశాలు సమన్వయం చేసుకొని రష్యా మీద సైబర్‌దాడులు జరిపాయి.

# అసలు సిసలైన ప్రజాస్వామికవాది



భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక జరిగిన మొట్టమొదటి లోక్‌సభ (1951-52) ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ అగ్రనేత జవహర్‌లాల్ నెహ్రూను మించిన మెజార్టీతో గెలుపొందిన వ్యక్తి ఒక తెలుగు వారు అనే విషయం చాలా మందికి తెలియదు. అంతేకాదు, దేశంలోనే ఆ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు పొందిన లోక్‌సభ అభ్యర్థిగా కూడా రికార్డు సృష్టించింది ఆ తెలుగు వ్యక్తే. ఆయనే తెలంగాణ సాయుధ పోరాట యోధుడుగా ప్రసిద్ధులైన రావినారాయణ రెడ్డి. హైదరాబాద్ రాష్ట్రంలోని నల్గొండ నియోజకవర్గం నుంచి పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) పార్టీ తరపున నారాయణ రెడ్డి పోటీ చేసి ఆ ఘనతను సాధించారు. నాడు హైదరాబాద్ రాష్ట్రంలో 17 ఏక సభ్య నియోజక వర్గాలు, నాలుగు ద్విసభ్య నియోజక వర్గాలు ఉండే వి. ద్విసభ్య నియోజక వర్గాలకు ఇద్దరు చొప్పున సభ్యులు ప్రాతిని ధ్యం వహించే పద్ధతి ఉండేది. నల్గొండ కూడా అప్పుడు ద్విసభ్య నియోజవర్గం గానే ఉండేది. అక్కడ రావినారాయణ రెడ్డితో పాటు పోటీ చేసిన, సుకం అచ్చాలు విజయం సాధించగా, ఇద్దరూ పీడీఎఫ్ అభ్యర్థులే కావడం విశేషం. 1952 మార్చి 27 పోలింగ్ జరగగా... రావి నారాయణ రెడ్డికి 3,09,162 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి పి.భాస్కర్ రావు పై 2,22,280 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ కమ్‌జౌన్‌పూర్ (పశ్చిమ) ద్విసభ్య నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జవహర్ లాల్ నెహ్రూకు 2,33,571 ఓట్లు రావడం జరిగింది. తొలి లోక్‌సభ ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక ఓట్లు పొందిన ఎంపీతో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభిం చాలని ఆ సందర్భంలో నిర్ణయిం చారు. నెహ్రూజీ కన్నా అధిక ఓట్లు సాధించిన రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా ఢిల్లీలోని పార్లమెంట్ భవనం ప్రారంభమైంది. ఇది తెలుగు వారికి గర్వకారణమై మరచి పోలేని సంఘటనగా మిగిలి పోయింది. ఆ ఎన్నికలలో భువన గిరి శాసనసభ స్థానం నుంచి కూడా నారాయణ రెడ్డి పోటీ చేసి విజయం సాధించడం మరో విశేషం. అయితే రావి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా కొన సాగారు. రావి నారాయణరెడ్డి, (జూన్ 5, 1908 - సెప్టెంబర్ 7, 1991) కమ్యూనిస్టు నాయకులు, తెలంగాణ పోరాటంలో ముఖ్యులు. ఆయన సంఘ సంస్కర్త. ఆంధ్ర మహాసభ ప్రారంభించిన సాంస్కృతి కోద్యమాన్ని క్రమంగా వామపక్ష సాయుధ పోరాటంగా పరివర్తన చేసిన గొప్ప నాయకులు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యునిగా కూడా ఆయనను పేర్కొంటారు. రావి... యాదాద్రి - భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లిలో 1908, జూన్ 5న భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. రెడ్డి హాస్టల్ విద్యార్థిగా ఉండగానే అప్పటి నిజాం కళాశాల విద్యార్థి అయిన బద్దం ఎల్లారెడ్డితో కలసి 1930 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో కాకినాడ వెళ్లి పాల్గొన్నారు. 1931లో హరిజన సేవాసంఘాన్ని నెలకొల్పి దాని ప్రధాన కార్యదర్శి హోదాలో హైదరాబాద్ రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలలు ప్రారంభించారు. రెండు వసతి గృహాలను నిర్వహించారు. 1930లో బ్రిటిష్ మహాత్మా గాంధీ అరెస్టుకు నిరసనగా హైదరాబాద్ లోని హస్మద్ గంజ్‌లో బహిరంగ సభలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యల్ని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. 1931లో దేవర కొండలో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభలకు తన తోటి విద్యార్థులను పోగుచేసి హైదరా బాద్ నుంచి పాదయాత్రగా వెళ్ళారు. నిజామాంధ్ర మహాసభ లోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆర్యసమాజ్, హిందూ మహాసభలతో కలిసి పనిచేసిన కమ్యూనిస్టుగా ఆయన ఆచరణ విశిష్టమైనది. సిద్ధాంత పరంగా విభేదించే శక్తులతో ఐక్య సంఘటన ఏర్పరచి ఏకతాటిపై ఉద్యమాన్ని ఎలా నిర్మించవచ్చో తన ఆచరణ ద్వారా నిరూపించిన ప్రజాస్వామిక వాది రావి. 1938లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌ను స్థాపించిన వారిలో రావి ముఖ్యులు. నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై విధించిన నిషేధం ఎత్తేయాలని అక్టోబరు 24న తొలిబ్యాచ్ సభ్యులుగా సత్యాగ్రహం చేశారు. ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నియంతృ త్వ పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రజా పోరాటానికి మార్గ నిర్దేశం చేసిన జననేత ఆయన. తెలంగాణ విమోచన తరువాత ఆయన సిపిఐ లో చాలాకాలం పనిచేశారు. రావి నారాయణరెడ్డి విశాలాంధ్ర కోసం చేసిన శ్రమ అనిర్వచనీయం. నిజాం ప్రభుత్వం మీద ఆయన చేసిన సాయుధ పోరాటం చిరస్మరణీయం. 1946-48 కాలంలో హైదరాబాదు సంస్థానంలో నిజాం పోలీసుల దాష్టీకాన్ని, మత దురహంకారులైన రజాకార్ల ఆగడాలనూ అరికట్టడ్డ డానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటు చేసారు. 1941లో నల్లగొండ జిల్లా చిలుకూరులో జరిగిన 8వ నిజామాంధ్ర మహాసభకు, 1944లో భువనగిరి లో జరిగిన మహాసభకు ఆయనే అధ్యక్షత వహించారు. వితంతు వివాహాలు, అక్షరాస్యతా కార్యక్రమా లను నిర్వహిస్తూనే ఆంధ్ర మహా సభను క్రియాశీల రాజకీయ సంస్థగా మలిచారు. భువనగిరి సమావేశాల్లోనే ఆంధ్ర మహాసభ అతివాద, మితవాద శిబిరాలుగా చీలి పోయింది. మహాత్మాగాంధీ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు తన భార్య సీతాదేవితో వెళ్ళి కలిసి తన భార్య ఒంటిపై ఉన్న నగలన్నింటినీ తీసి గాంధీ చేతిలో పెట్టి, హరిజన సేవక సంఘానికి ఇవ్వమని గాంధీజీని అభ్యర్థించిన దేశభక్తులు రావి. దేశ స్వాతంత్ర్యానికి ముందు సాగిన సాయుధ పోరాటాన్ని వ్యూహాత్మకంగా సమర్థించిన రావి, 1947 తరువాతి కాలంలో పోరాటాన్ని కొనసాగించా లనే 'మెజారిటీ' నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తాను ఎన్నటికీ వీర తెలంగాణ వాదిగానే ఉంటానని చాటి చెప్పారు. గాంధేయవాది అయిన రావి తనకు సంక్రమించిన భూమిలో 20 ఎకరాలను మాత్రమే ఉంచుకుని 500 ఎకరాలను రైతు కూలీలకు పంచిపెట్టారు. తాను మరణిస్తే తన భార్య వైధవ్య ప్రతీకలను ఆమోదించ రాదని, కట్టుబొట్టులతో సలక్షణంగా ఉండాలని, ఆమె తన అభీష్టాను సారం జీవించవచ్చునీ, అలాగే తన అస్థికలను గంగా నదిలో కలప వద్దని, పొలంలో చల్లితే చాలనీ వీలునామా రాసిన సామాజిక సంస్కర్త రావి, 1991, సెప్టెంబర్ 7 న తుదిశ్వాస విడిచారు.

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత



1972 లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఏర్పాటు చేయబడింది. 1972 జూన్ 5 వ తేది నుంచి 16 వ తేది వరకు మానవ పర్యావరణంపై ఐక్యరాజ్యసమితి సమావేశం అయింది. పర్యావరణ పరిరక్షణ సదస్సు లో వాతావరణ మార్పులను గమనిస్తూ తగు చర్యలు చేపట్టాల్సిన అవసరముందని గుర్తించారు. 1973 లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రపంచ పర్యావరణ దినోత్సవమును జూన్ 5 తేదిన వేర్వేరు నగరాలలో విభిన్న రీతులలో అంతర్జాతీయ వైభవంగా జరుపుకుంటున్నారు. పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించటానికి పర్యావరణ పరిరక్షణకు వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య నివారణ చర్యలకై పలు చట్టాలను రూపొందించి అమలు జరుపుతు న్నది. అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అ మితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడడం వల్ల వాయుకాలుష్యం పెచ్చు మీరుతోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాల పాటు పది లంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం. తరిగిపోయే వనరులకు బదులు, తరగని, పునర్వినియో గించుకోగల వనరుల ఆధారంగా జరిగే అభివృద్దే సుస్థిరా భివృద్ధి. ఇదే ధరిత్రికి సుస్థిర భవిష్యత్తును చేకూరుస్తుంది. సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. పంచభూతాలలో ఒకటిగా, భారతీయ సంస్కృతిలో భూమి భూదేవతగా భావించబడి, పూజింప బడడం కనిపిస్తుంది. భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపో యినా, కనీసం హాని కలిగించకుండా ఉంటే చాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతో పాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూ పరిరక్షణపై అవగాహన కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతున్నాయి. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చేస్తున్నాయి. జీవం కోల్పోయిన నేలలో దిగుబడులూ నాసిగానే ఉంటాయి. దీర్ఘకాలంలో దిగుబడులు మరీ తగ్గిపోయి ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షట్టర్ గుర్తించారు. పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల వైపు మళ్లడం తప్ప మరో మార్గం లేదని నివేదించారు. వ్యవసాయంలో రసాయనాలు వాడే విధానాలను ప్రపంచ వ్యాప్తం చేయడంలో కీలకపాత్ర వహించింది అమెరికా. ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరిరక్షణ ఉద్యమం కూడా అమెరికాలోనే ప్రారంభం కావడం విశేషం. 50 ఏళ్ల క్రితం ఏప్రిల్ 22న గేలార్డ్ నెల్సన్ నేతృత్వంలో కాలుష్యకారక విధానాలకు నిరసనగా జనం ఉవ్వెత్తున ఉద్యమించారు.భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో "వాయుకాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1986వ సంవత్సరంలో "పర్యావరణ పరి రక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది.మొత్తం పరిశ్రమ లను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతు లుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపువర్గంగా వర్గీకరించింది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, బూడిద, విషవాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణంలోకి వదలాలి. ఇటువంటి పరిశ్రమలను, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, అణురియాక్టర్ల వంటి వాటిని జనుల నివాసాలకు దూరంగా కట్టాలి. రైళ్ళు, వాహనాలు వంటి వాటికి ఉపయోగించే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు కాకుండా జీవ ఇంధనాలు వాడేలా చూడాలి. దీనివలన ఎంతో వాయు కాలుష్యం తగ్గుతుంది.భూమి, నీరు వంటి మౌలిక వనరులను గరిష్ట సామర్థ్యంతో వినియోగించాలి. వినియోగ అనుకూల సామర్థ్యాన్ని పెంచాలి. దూరదృష్టితో తరగని, పునర్వినియో గించు కోగల వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా సౌరశక్తి వినియోగం అధికంగా జరగాలి. గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను కనీస స్థాయికి తగ్గించ గలగాలి. అడువుల సంరక్షణ, పెంపకం, సుస్థిర యాజమాన్య పద్ధతులు, జీవవైవిధ్య సంరక్షణ జరగాలి. తెలంగాణలోని పరిశ్రమలన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి క్రమబద్ధంగా పర్యవేక్షిస్తోంది. ఈ పరిశ్రమలు ఎటువంటి కాలుష్యాన్ని విడుదల చేయకుండా చూస్తూ, ఒక వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలకు ఉపక్రమిస్తున్నది. అలాగే అడవులను, పర్యావరణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతో పాటు, అతి ముఖ్యమైన తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి గత కొన్ని సంవత్సరాలుగా యుద్ధ ప్రాతిపదికపై కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నది. ప్రభుత్వాలు ఎదో చేయాలని మిన్నకుండి పోకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.

# బాబు షూరిటి...మోసం గ్యారెంటి

ప్రజలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచింది
సూపర్ సిక్స్ హామీల ఊసే లేదు
ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ఏడాది కాలం పాటు కాలయాపన
వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్






**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** బాబు షూరిటి...మోసం గ్యారెంటీ అన్నట్టు చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ అన్నారు. వైసిపి అధినేత ,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఆమదాలవలస మండల కేంద్రంలో వెన్నుపోటు దినం ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించిన నాలుగు మండలాల నేతలు ,యువత , ప్రజలు ,రైతులు అధిక సంఖ్యలో కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు తరలివచ్చారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజా తిరుగుబాటు తో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ పార్టీ శ్రేణులతో కలిసి కంద్రపేట జంక్షన్ నుండి రైల్వే స్టేషన్ మీదుగా ర్యాలీ గా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం కి చేరుకుని ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. అనంతరం చింతాడ రవికుమార్ మాట్లాడుతూ మోసపూరిత హామీలతో ఓటు వేయించుకుని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. ఏడాది గడిచినా ఒక్క హామీని అమలు చేయకపోవడం కూటమి అసమర్ధతకు నిదర్శనం అన్నారు. విద్యార్థులను , మహిళలను , రైతన్నలను , యువతను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి చంద్రబాబు అధికార పీఠం ఎక్కారని ఆరోపించారు. ఆయన పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలు నిర్వీర్యంగా మారాయని , రాజదాని పేరుతో నిలువు దోపిడి చేస్తున్నారని ప్రజా నిధులను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. లక్షల కోట్ల రూపాయలు అప్పు తెచ్చినప్పటికి రాష్ట్రంలో ఏ సంక్షేమ పథకాన్ని అమలు చేశారో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అన్యాయం జరిగితే ప్రశించే గొంతుగా నేను వుంటా అని ప్రగల్భాలు పలికిన పవన్ కళ్యాణ్ నేడు చోద్యం చూస్తున్నాడని ,కూటమి గా ఏర్పడి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ , సుర వరపు నాగేశ్వర రావు , కండాపు గోవింద రావు ,వైకాపా జిల్లా అధికార ప్రతినిధి చింతాడ సత్యప్రసాద్,ఆమదాలవలస జెడ్పీటీసీ బెండి గోవింద రావు , దుంపల శ్యామలరావు, పొందూరు జెడ్పీటీసీ లోలుగు కాంతారావు , మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి , ,పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు ,గుడ్ల మోహన్ నియోజకవర్గ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## రైతుల అనుమతి లేకుండా పొలాలలో విద్యుత్ స్తంభాలు

జియో మైసూర్ కంపెనీ ప్రతినిధి పై
ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన విద్యుత్ స్తంభాల రైతులు



**ప్రజా జ్యోతి పత్తికొండ/ తుగ్గలి,** పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలము పగిడిరాయిలో నున్న జియో సర్వీసెస్ కంపెనీ ప్రతినిధి పై చర్యలు తీసుకోవాలని రాంపల్లి,పెండేకల్లు, రామలింగయ్య పల్లె, చెన్నంపల్లి, పి కొత్తూరు పగిడిరాయి గ్రామాల రైతులు బుధవారం పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతుల మాట్లాడుతూ జియో మైసూర్ కంపెనీ ప్రతినిధి గ్రామంలో బంగారం తవ్వకాలు జరుపుతున్నారని, అందుకు అవసరమైన విద్యుత్ కొరకు నునుసరాళ్ల గ్రామం నుండి పగడ్రాయి వరకు రైతులకు అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలను మా పొలాలలో నాటడం జరిగిందన్నారు. ఈ విషయము పై పలుసార్లు జియో మైసూర్ కంపెనీ ప్రతినిధికి చెప్పడం జరిగిందని అయితే ఆ ప్రతినిధి రాంపల్లి గ్రామానికి రైతులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతుల పొలాల అందరికీ నష్టపరిహారము అందిస్తామని మే నెల 27వ తేదీన చెప్పడం జరిగిందన్నారు. అయితే ఆ కంపెనీ ప్రతినిధి నష్ట ప్రకారము చెల్లించ లేదన్నారు. అందుకు తమకు న్యాయం చేయాలని ఆర్డీవో కి రైతులు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## తాడిపూడి ఇసుక ర్యాంపులను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో రాణి సుస్మిత



**తాళ్లపూడి,జూన్4, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం తాడిపూడి ఇసుక ర్యాంపులను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో రాణి సుస్మిత ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓపెన్ ఇసుక ర్యాంప్ నందు అక్రమ ఇసుక రవాణా జరగకుండాచర్యలుతీసుకోవడం జరుగుతుందని అన్నారు. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలతో జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు ఓపెన్ రీచ్‌లకు అనుమతులు ముగిసాయని అన్నారు. బోట్ మెన్ సొసైటీ ర్యాంప్ నిర్వాహకులు కేవలం పడవల మీద కార్మికులు తెచ్చిన ఇసుకను మాత్రమే తరలించాలని ఎటువంటి యంత్రాలు వాడిన యంత్రాలతో పాటు ర్యాంపు ను కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ఓపెన్ రీచ్ ల అనుమతులు ముగియడంతో నదీ గర్భంలోకి వెళ్లే దారులను మూసివేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఓపెన్ ర్యాంపుల వద్ద లారీలు ఉండ కూడదని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా విధి నిర్వహణలో ఉన్న విలేకరుల పై గాని సమీప గ్రామ ప్రజలను గాని ర్యాంపు నిర్వాహకులు దురుసుగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అధికారుల కంటపడకుండా ర్యాంపు నిర్వాహకులు లేకపోవడం విశేషం. ఇసుక ర్యాంపులలో అవకతవకలు జరిగితే ఏపీ సాండ్ అండ్ మైన్స్ అధికారులకు సీజ్ చేసే అవకాశం ఉందన్నారు

## జూన్ 4 వైసిపి అరాచక పాలనకు ప్రజలు చమర గీతం పాడిన రోజు





గుంతకల్లు లో "ఘనంగా సుపరిపాలన మొదలై ఏడాది" సంక్రాంతి పండుగను తలపించే విధంగా ముగ్గుల పోటీల వేడుకలు...
రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు ఇది:- గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యుడు వాసగిరి మణికంఠ
కూటమి ప్రభుత్వంతోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : గుంతకల్లు కూటమి నాయకులు

**గుంతకల్లు జూన్ 4 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించి ప్రజా పాలనను కూటమి ప్రభుత్వం స్థాపించి ఏడాది పూర్తయిన సందర్భంగా జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు గుంతకల్లు నియోజకవర్గం,గుంతకల్లు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణలో మహిళలతో భారీ స్థాయిలో ముగ్గుల పోటీలను గుంతకల్లు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయభాద్యుడు వాసగిరి మణికంఠ ఘనంగా సంక్రాంతి పండుగను తలపించే విధంగా ఎన్డీఏ (బిజెపి,తెలుగుదేశం, జనసేన) కూటమి శ్రేణుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడు తూ గత ప్రభుత్వం అవలంబిం చిన దుర్మార్గమైన విధానాల న్నింటిపై అనునిత్యం పోరాడు తూ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పా టు చేసి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్నందున ప్రజలందరికీ ముఖ్యంగా మహిళ మాతృమూర్తులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఎన్డీఏ కూటమి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలోను స్థానిక శాసనసభ్యులు గుమ్మనూరు జయరామ్ నాయకత్వంలో గుంతకల్లు నియోజకవర్గంలో' 'సుపరిపాలన మొదలై ఏడాది" అయిందని తెలిపారు.అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వీర మహిళ లకు భారీ ఎత్తున మొదటి, రెండవ ,మూడవ బహుమ తులు ప్రధానం చేశారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న 40 మంది వీరమహి ళకు కన్సిలేషన బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బండి శేఖర్ మరియు తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు పత్తి హిమబిందు ,బిజెపి సీనియర్ నాయకులు హరిహర నాథ్,సింగంశెట్టి విశ్వనాథ్, శ్రీదేవి,గుర్రం సూర్యనారాయణ,మహేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు మస్తానప్ప ,అంజి,హనుమంతు ,ఫజల్,మహమ్మద్ ఖాజా, కనకవిటి మోహన్ నందీశ్వర్, చిప్పగిరి ప్రతాప్,ఆనంద్ రెడ్డి, అశోక్,జనసేన జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్,సుంకర కృష్ణ, గుంతకల్లు చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్,జనసేన సీనియర్ నాయకులు ఆటో రామకృష్ణ, గాజుల రాఘవేంద్ర, కథల వీధి అంజి,సుంకర నాగరాజు,పూల ఎర్రి స్వామి,ధన మైనార్టీ నాయకుడు దాదు, ఆటో భాష,నాగేంద్ర, అమర్,హరీష్, గిరిధర్,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని ఇకపై ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

తెలుగుదేశం పార్టీ తుగ్గలి మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల కేంద్ర లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తుగ్గలి మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు, తుగ్గలి మండల పరిషత్ మాజీ ్యక్షులు కొమ్ము వెంకటేశ్ మాట్లాడుతూ సరిగ్గా ఏడాది క్రితం జూన్ 4, 2024న, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఒక చారిత్రక తీర్పు ద్వారా రాక్షస పాలనకు తెరదించారు. ప్రజలను మోసం చేసి భయానక వాతావరణం సృష్టించిన మానసిక స్థిరత్వం లేని నేతకు తగిన బుద్ధి చెప్పారు. ఐదేళ్ల పాలనలో చేసిన అన్యాయాలకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిజమైన ప్రాయశ్చిత్తం చేయాల్సి వచ్చింది. ఈ చారిత్రక దినాన్ని "వెన్నుపోటు దినంగా" అభివర్ణించడం వైఎస్సార్ కాంగ్రెస్ నేతల అవివేకానికి, భ్రమకు నిదర్శనం. మోసకారి జగన్ ను విశ్వరూపాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారు. ఈ రోజును వారు "పశ్చాతాప దినంగా" జరుపుకోవడం మంచిదని మేము భావిస్తున్నాము. ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజానుకూల నిర్ణయాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూస్తున్న వైసీపీ నేతలు అసహనానికి లోనవుతున్నారు. అందువల్లే వారు మళ్ళీ అబద్ధాల ప్రచారానికి తెరలేపుతున్నారు. జగన్ మోహన్ రెడ్డి తన కుటుంబ సభ్యులను సైతం రాజకీయ ప్రయోజనాల కోసం వెన్నుపోటు పొడిచిన వ్యక్తి. అలాంటి నాయకుడిని ప్రజలు ఇకపై నమ్మే పరిస్థితిలో లేరువారన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు వెంకట్రాముడు చౌదరి, పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్రగుడి బిసి వెంకటస్వామి, రైతు సంఘం మండల అధ్యక్షులు రాతన మైరాముడు, బీసీ సెల్ మండల అధ్యక్షులు సంఘాల కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు తుగ్గలి కృష్ణ, ఎడవల్లి తిమ్మప్ప పాల్గొన్నారు

## దళిత విమోచన దినోత్సవంను స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్న దళిత ఐక్యవేదిక




**గుంతకల్లు జూన్ 4 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ దగ్గర గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు ఎల్లిపాయల ఆనంద్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జూన్ 4 ను దళిత విమోచన దినోత్స వం జగన్ రెడ్డి నుంచి విముక్తి సందర్భంగా స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకు లు జింకల జగన్నాథ్,ఎమ్మార్పీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షు లు తలారి .వెంకటేష్, సావిత్రి బాయి పూలే మహిళా నాయకురాలు భారతి విచ్చేసి సభను ఉద్దేశించి మాట్లాడు తూ గత ఐదేళ్ల జగన్ పరిపాల నలో దళితుల పైన దాడులు, దళితులు ఊచ కోత కోశారని కక్షపూరితమైన హత్యలు చేశారని,డాక్టర్ సుధాకర్ కరోనా ట్రీట్మెంట్ కోసం ఫేస్ మాస్క్ అడిగిన పాపానికి అతన్ని చిత్రం పెట్టి ఒక పిచ్చివాడుగా ముద్ర వేసి ఆత్మహత్య చేసుకునే విధంగా జగన్ ప్రభుత్వం చేసిందని, దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యను ఒక ఎమ్మెల్సీ రాత్రి ఇంటి నుండి తీసుకెళ్లి చంపి అతని ఇంటికి డెలివరీ చేస్తే జగన్మోహన్ రెడ్డి ఆ ఎమ్మెల్సీని కనీసం ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించకపోగా అతనికి మంత్రి టికెట్ ఇచ్చి ప్రోత్సహిం చిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డి చెందుతుందని సందర్భం గా గుర్తు చేసుకున్నారు. పశువర్ధక శాఖ డైరెక్టర్ గా పనిచేస్తున్నటువంటి దళిత ఆఫీసర్ డాక్టర్ అచ్చన్న ను హత్య చేయించిన ఘనత జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెందుతుందని.అనేక పథకాలను రద్దు చేశారని ఎస్సీ కార్పొరేషన్ను నిర్వీర్యం చేశారని మరియు దళితులను రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడే విధంగా కుట్ర పన్నారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గాంజా తాగి సాంఘిక శక్తులుగా ప్రవర్తిస్తున్న వారిని పోలీసులు శిక్షిస్తే మాత్రం జగన్మోహన్ రెడ్డికి ఎనలేని ప్రేమ వస్తుంది వారిని పరామర్శించడానికి వెళ్తాడు.ఆయన ప్రభుత్వంలో దళితుల పైన దాడులు జరిగితే దళిత కుటుంబాలను పరామర్శించలేదు గాని, ఇప్పుడు అధికారం పోతేనే దళితుల మీద ప్రేమ చూపిస్తు న్నారని,ఇకనైనా జగన్మోహన్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని కుల, మత రాజకీయాలను మానుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు అరుణ్ కుమార్,బబ్లు ,రాజు, నవీన్,మహేష్ రామంజి, మనోహర్,శశి,ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా జంతువుల వధపై కఠిన నిబంధనలు డిఎస్పి, కమిషనర్ హెచ్చరిక



**బాపట్ల జూన్ 4( ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బక్రీద్ పండుగను పురస్కరించుకొని ప్రజలు చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆవులు, దూడలను వధించరాదని హెచ్చరించారు. వ్యవసాయానికి పనికిరాని జంతువులను మాత్రమే వెటర్నరీ అధికారుల ధ్రువీకరణతో, అధికారులు సూచించిన అధికారులు సూచించిన ప్రాంతాల్లోనే వధించాలి. నిబంధనలు అతిక్రమించిన వారికి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.


## రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే

పత్తికొండ శాసనసభ్యులు కే.యి శ్యామ్ కుమార్



**ప్రజా జ్యోతి పత్తికొండ** రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని పత్తికొండ శాసనసభ్యులు కే.యి శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పందికోన గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రైతులకు మేలు చేసే ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం అని సమస్యలు పరిష్కరించడంలో పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకుంటామని అన్నారు.రైతన్నలకు మేలు చేసే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాంబశివరెడ్డి, బత్తిన లోక్ నాథ్,గ్రామ సర్పంచ్ మంజుల, రామానాయుడు,ఏ డి ఏ మోహన్ విజయ్ కుమార్, ఏఈ రియాజ్ భాష, శ్రీనాథ్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఒక చారిత్రక తీర్పు ద్వారా రాక్షస పాలనకు తెరదించారు.



తెలుగుదేశం పార్టీ తుగ్గలి మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు




**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల కేంద్ర లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తుగ్గలి మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు, తుగ్గలి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కొమ్ము వెంకటేశ్ మాట్లాడుతూ సరిగ్గా ఏడాది క్రితం జూన్ 4, 2024న, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఒక చారిత్రక తీర్పు ద్వారా రాక్షస పాలనకు తెరదించారు. ప్రజలను మోసం చేసి భయానక వాతావరణం సృష్టించిన మానసిక స్థిరత్వం లేని నేతకు తగిన బుద్ధి చెప్పారు. ఐదేళ్ల పాలనలో చేసిన అన్యాయాలకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిజమైన ప్రాయశ్చిత్తం చేయాల్సి వచ్చింది. ఈ చారిత్రక దినాన్ని "వెన్నుపోటు దినంగా" అభివర్ణించడం వైఎస్సార్ కాంగ్రెస్ నేతల అవివేకానికి, భ్రమకు నిదర్శనం. మోసకారి జగన్ ను విశ్వరూపాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారు. ఈ రోజును వారు "పశ్చాతాప దినంగా" జరుపుకోవడం మంచిదని మేము భావిస్తున్నాము. ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజానుకూల నిర్ణయాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూస్తున్న వైసీపీ నేతలు అసహనానికి లోనవుతున్నారు. అందువల్లే వారు మళ్ళీ అబద్ధాల ప్రచారానికి తెరలేపుతున్నారు. జగన్ మోహన్ రెడ్డి కోసం వెన్నుపోటు పొడిచిన వ్యక్తి. అలాంటి నాయకుడిని ప్రజలు ఇకపై నమ్మే పరిస్థితిలో లేరువారన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు వెంకట్రాముడు చౌదరి, పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్రగుడి బిసి వెంకటస్వామి, రైతు సంఘం మండల అధ్యక్షులు రాతన మైరాముడు, బీసీ సెల్ మండల అధ్యక్షులు సంఘాల కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు తుగ్గలి కృష్ణ, ఎడవల్లి తిమ్మప్ప పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజనం పిల్లలకు వరం



**తాళ్లపూడి,మే4, ప్రజాజ్యోతి న్యూస్** ఈ నెల 12నుండి పాఠశాలలు తీరుస్తున్న నేపథ్యంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మికులకు, సహాయకులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మలకపల్లి నందు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రామాన్ని పర్యవేక్షించడానికి వచ్చిన రాజమండ్రి డి ఈ ఓ ఆఫీసు ఏ డి 2 వెంకటరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగాఅమలు చేస్తున్న ఈ పథకాన్ని విజయవంతం చేయడంలో వంటవారి పాత్ర చాలా ముఖ్యం అన్నారు. గతంలో వలె కాకుండా స్థానిక అలవాట్లకు అనుకూలంగా మెనూ మార్చడం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం అన్నారు. అధికారులు, ఉపాధ్యాయులు, వంట కార్మికులు ఈ పథకం విజయవంతం చేయడంలో కీలకం అన్నారు. వెంకటరాజుతో పాటు ఎం ఈ ఓ 1 బాలామణి, ఎం ఈ ఓ 2 నెహ్రూజి, మలకపల్లి, అన్నదేవరపేట కాంప్లెక్స్ చైర్మన్ లు శ్రీవాసవి, రాధిక ఉన్నారు

## వెన్నుపోటు... గొడ్డలి వేటు చరిత్ర జగన్ దే



టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర

**ప్రజా జ్యోతి తుగ్గలి** వెన్నుపోటు గొడ్డలి వేటు చరిత్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, విమర్శించారు, తుగ్గలి లోని తుగ్గలి నాగేంద్ర ,స్వగృహము నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నుంచి ప్రజల దృష్టికి మార్చేందుకే వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు దినం పేరిట చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు నాడు జగన్ తాత రాజారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి నుంచి గనులు కబ్జా చేశారన్నారు జగన్ కూడా తన తండ్రి పదవిని అడ్డం పెట్టుకొని రూ. లక్షల కోట్లు పెట్టుబడుల రూపంలో అర్జించి చివరికి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి వైకాపాను స్థాపించారని గుర్తు చేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నయవంచకుడు. మాజీమంత్రి శ్రీరంగనాథరాజు






వెన్నుపోటు దినం కార్యక్రమానికి పోటెత్తిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తాహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన శ్రీరంగనాథరాజు.

**పోడూరు, జూన్4,ప్రజాజ్యోతిన్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ముఖ్యమంత్రి చంద్రబాబు నయవంచకుడని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పోడూరు మండలం తూర్పు పాలెం పార్టీ కార్యాలయం నుండి ఆచంట తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగిన వెన్నుపోటు దినం ర్యాలీ విజయవంతం గా సాగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోవడం వెన్నుపోటు కాదా అని ఆయన ప్రశ్నించారు. కూటమి వచ్చి ఏడాది పూర్తయినా పింఛన్ తప్ప, ఏ హామీని ఇవ్వకపోవటం వెన్నుపోటే అవుతుందన్నారు. జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏడాదిలో అమలు చేస్తే, కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది ఇది వెన్నుపోటు కదా అన్నారు. నీకు పదిహేను నీకు పదిహేను,నీకు పదిహేను, నీకు పద్దెనిమిది నీకు పద్దెనిమిది అని మోసం చేయటం వెన్నుపోటే అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం,వారికి ఇస్తానన్న ఇరవై వేలు ఇవ్వకపోవటం వెన్నుపోటు కాదా అన్నారు. వాలంటీర్లకు పదివేలు ఇస్తానని వారిని తీసేయటం వెన్నుపోటే ననిఅదేవిధంగా ఇంటింటికి రేషన్ ఇచ్చే వాహనాలను తీసేసి ప్రజలను ఎండలోనూ వానలోనూ నిలబెట్టటం ముమ్మాటికీ వెన్నుపోటే నన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తాను అనడం వెన్నుపోటు అన్నారు. నియోజకవర్గం లో జరుగుతున్నా అవినీతి, అరాచకాలను ప్రజలంతా గుర్తిస్తున్నారు అనే విషయాన్ని గ్రహించాలని హితవు పలికారు, ఎండను సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున వెన్నుపోటు కార్యక్రమం లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు స్వచ్ఛమైన పాలన

టిడిపి నేత మిద్దె వెంకటేష్ యాదవ్



**ప్రజా జ్యోతి తుగ్గలి** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందుతుందని టిడిపి నేత మిద్దె వెంకటేష్ యాదవ్ అన్నారు. బుధవారం జొన్నగిరి గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మిద్దె వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో ఉన్న వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు బహిష్కరించి ఒక సంవత్సరం అయిందని, దీంతో తాము గ్రామంలో సంబరాలు చేసుకున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం విజయం సాధించి నేటికి ఒక సంవత్సరం పూర్తయిందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు. అలాగే పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ 90 లక్షల తో అశోక్ శిలాశాసనాలకు సిమెంట్ రోడ్డు వేయించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓబులేసు, విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి కుమార్ యాదవ్, టిడిపి నాయకులు బాలన్న ,లక్ష్మణ స్వామి ,సంఘాల కృష్ణ, హోటల్ మల్లికార్జున, మీసాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కగూడా గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహణ





విజేతలకు హుమతులు అందించినకూటమి నాయకులు.

**.అనంతగిరి జూన్. 4 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్. శంకర్.** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి. ఒక సంవత్సర కాలం అయిన సందర్భంగా. రాష్ట్ర ప్రజలు పట్టణాలలో పల్లెలలో.గ్రామాలలో సంక్రాంతి పండగను తలపించే విధంగా జూన్. 4.వ తేదీన ప్రతి గ్రామంలో మహిళలు ముగ్గులు వేసి సంబరాలు జరపాలని ప్రభుత్వం పిలుపునివ్వడంతో. మండలంలో ఎగువ శోభ పంచాయతీ. ఎక్కగూడ గ్రామంలో బుధవారం నాడు కూటమి నాయకులు మండల తెలుగుదేశం పార్టీ సుబ్బసుబ్బారావు. జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి తెలుగుదేశం పార్టీ బాబి తదితరుల సమక్షంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు నాయకులు సుబ్బారావు మురళి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి పొందిన పాంగిదివ్య కు టిఫిన్ బాక్స్. రెండవ బహుమతి పొందిన ఎం.విజయకు టిఫిన్ బాక్స్. కే లక్ష్మి కి కూడా టిఫిన్ బాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ విజేతగా 'బ్యాడ్ బాయ్స్' టీం




జగ్గంపేట 'వారియర్స్' రన్నరప్ ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం

**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ వి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరంలో దివంగత వరుపుల రాజా స్మారకంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. బొడిరెడ్డి గోపి యువసేన ఆధ్వర్యంలో 22 రోజులపాటు జరిగిన ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి 40 టీములు పాల్గొన్నాయి. ఫైనల్ లో ఏలేశ్వరం 'బ్యాడ్ బాయ్స్' టీం విజేతగా నిలవగా, జగ్గంపేట 'వారియర్స్' టీం రన్నరప్ గా నిలిచింది. ప్రథమ బహుమతి రూ.50,000 నగదు, షీల్డును యువ నేత బొడిరెడ్డి గోపి సమకూర్చగా, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అందజేశారు. ద్వితీయ బహుమతి రూ.30,000 ను ముగడ శ్రీనివాస్ సమకూర్చి ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చేతుల మీదుగా అందించారు. మెన్ ఆఫ్ ద మ్యాచ్, సిరీస్ అవార్డులు శిడగం బాలు, కిలారి రాంబాబు, గొంతిరెడ్డి రవి లకు ఎస్ఐ రామలింగేశ్వరరావు చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ యువత క్రీడలలో ఆసక్తి పెంచుకోవాలని, గ్రామీణ క్రీడా మైదానాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. గోపి మాట్లాడుతూ ప్రతి టీంకు అన్ని వసతులు కల్పించామని, టోర్నీ విజయవంతానికి కృషిచేసిన కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో బొడిరెడ్డి గోపి, ఎంపీపీ బుజ్జి, ముగడ శ్రీనివాస్, శంఖంని బాబ్జి, యాల జగదీష్, క్రతోతు గాంధీ, రుచి రమేష్, అనంతరావు రాజు, బాబ్జి, శిడగం ఫణి, క్రీడాభిమానులు పాల్గొన్నారు

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన

నానిపల్లి వారి వివాహ వేడుక లో పాల్గొన్న మురళిరాజు





**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి తమ్ముడు రాము కుమార్తె వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన లిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు %c% నరసాపురం పార్లమెంటు పరిశీలకులు%c% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో బెంతుకుర్తి సుశీల అబ్బాయి కోలా తాతబాబు ,చెకూరి రాంబాబు రాజు,జువ్వల దొరబాబు ,పోకనాటి వెంకటేశ్వరరావు ,కోన బాబ్జి ,దొడ్డిపట్ల శివ ,నానిపల్లి జాను ,నానిపల్లి నాని ,నానిపల్లి వెంకన్న ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం ముద్రగడ గిరిబాబు ధ్వజం

**ప్రత్తిపాడులో వెన్నుపోటు దినం సందర్భంగా బైక్ ర్యాలీ, వినతిపత్రం సమర్పణ**

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంచేసి అభివృద్ధి పేరుతో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు విమర్శించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో "వెన్నుపోటు దినం" సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన భారీ బైక్ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు కక్ష సాధింపు చర్యలతో పరిపాలన సాగిస్తున్నారని, ప్రజలకు కష్టాలే మిగిలాయని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి, పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసం నుంచి ప్రారంభమైన ర్యాలీలో వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కిర్లంపూడి నుండి ప్రత్తిపాడు ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు జరిగిన ర్యాలీలో కూటమి ప్రభుత్వానికి



వ్యతిరేకంగా నినాదాలు గుప్పించారు. ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ పరిశీలకులు దాట్ల సూర్యనారాయణ



రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం, ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయంలో కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో జామాతేలు

**హైదరాబాద్ :** అటు ఆంధ్ర, ఇటు తెలంగాణలో ఒకటే పేరు అది అనిల్... జామాత దశమ గ్రహం.. అంటారు.. యాదృచ్ఛికమే గాని...రెండు చోట్ల అదే పేరు తెరపైకి వచ్చింది. వైఎస్ షర్మిల భర్తపేరు బ్రదర్ అనిల్. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భర్తపేరు అనిల్‌కుమార్. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా ప్రముఖమైన ఈ ఇద్దరు మహిళల భర్తల పేర్లు 'అనిల్' కావడం ఒక ఆసక్తికరమైన యాదృచ్ఛికం. ఈ పేరు వారి జీవితంలోని ఇబ్బందులకు కారణమా అనే ప్రశ్న సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమైంది.అనిల్' అనే పేరు సంస్కృతం నుండి ఉద్భవించింది, ఇది "వాయు దేవుడు" లేదా "గాలి" అని అర్థం. హిందూ సంప్రదాయంలో, పేరు ఎంపిక జన్మ నక్షత్రం, రాశి, జాతకంతో సంబంధం కలిగి ఉంటుంది. జ్యోతిషశాస్త్రంలో, 'అనిల్' స్వేచ్ఛ, చైతన్యం, శక్తిని సూచించే శుభప్రదమైన పేరుగా పరిగణించబడుతుంది. ఈ పేరు మొదటి అక్షరం 'అ' కొన్ని నక్షత్రాలకు (ఉదాహరణకు, అశ్విని, కృత్తిక) అనుకూలంగా ఉంటుంది. కానీ దీని శుభాశుభ ప్రభావం వ్యక్తి జాతకంపై ఆధారపడి ఉంటుంది. జ్యోతిష్యంలో, ఒక పేరు వల్ల జీవితంలో సవాళ్లు రావడం అనేది గ్రహ స్థితులు, దశలు, కర్మ ఆధారంగా ఉంటుంది, కానీ 'అనిల్' పేరు సాధారణంగా ప్రతికూల సూచనలతో ముడిపడి ఉండదు. అందువల్ల షర్మిల, కవిత ఇబ్బందులకు ఈ పేరు కారణమని ఊహించడం జ్యోతిషశాస్త్ర ఆధారంగా సమర్థనీయం కాదు.వైఎస్ షర్మిల, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి కుమార్తె, రాజకీయంగా అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తన అన్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో విభేదాల తర్వాత, వైఎస్సార్ తెలంగాణ పార్టీ పెట్టారు. ఆదరణ రాకపోవడంతో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరి సొంత రాజకీయ గుర్తింపు సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. 2024 ఎన్నికలలో ఆమె కడప నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, విజయం సాధించలేకపోయారు.షర్మిల భర్త అనిల్ కుమార్, ఒక క్రైస్తవ ప్రచారకుడు, ఆమె రాజకీయ నిర్ణయాలపై ప్రభావం చూపినట్లు కొన్ని సోషల్ మీడియా పోస్టులు సూచించాయి. ఉదాహరణకు, బయ్యారం గనుల వివాదంలో అతని పేరు వివాదాస్పదంగా మారింది, కానీ ఇవి ఎక్కువగా ఆరోపణలు మాత్రమే. షర్మిల సవాళ్లు రాజకీయ పోటీ, కుటుంబ విభేదాలు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆమె స్థానం కోసం పోరాటం నుండి ఉద్భవించాయి. ఈ సమస్యలకు 'అనిల్'



పేరుతో సంబంధం లేదని స్పష్టమవుతుందికల్వకుంట్ల కవిత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కుమార్తె, భారత రాష్ట్ర సమితి నాయకురాలిగా గుర్తింపు పొందారు. 2024లో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆమె అరెస్టు రాజకీయంగా వివాదాస్పదమైంది. ఈ కేసు కేంద్ర ఏజెన్సీలైన ఈడీ మరియు సీబీఐ దర్యాప్తులతో ముడిపడి ఉంది, ఇది బీఆర్ఎస్ పార్టీ రాజకీయ స్థితిని బలహీనపరిచింది. అదనంగా, ఆమె తన సోదరుడు కేటీఆర్‌తో కొన్ని రాజకీయ విభేదాలను ఎదుర్కొన్నట్లు గీలోని కొన్ని చర్చలు సూచిస్తున్నాయి. కవిత భర్త అనిల్ దేవ్ ఈ వివాదాలలో ప్రత్యక్షంగా ప్రమేయం లేనప్పటికీ, ఆమె సవాళ్లు రాష్ట్ర రాజకీయ ఒడిదొడుకులు, చట్టపరమైన ఒత్తిడులు పార్టీలో ఆమె పాత్రకు సంబంధించినవి. 'అనిల్' పేరు ఈ సమస్యలతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టమవుతుంది.షర్మిల, కవిత భర్తల పేరు 'అనిల్' కావడాన్ని ఒక యాదృచ్ఛికంగా గుర్తించి, ఈ పేరు వారి ఇబ్బందులకు కారణమా అని ప్రశ్నించాయి. ఈ చర్చలు ఎక్కువగా హాస్యాస్పదంగా లేదా ఊహాగానాలుగా ఉన్నాయి, కానీ ఇవి వాస్తవ ఆధారాలపై ఆధారపడవు. "అనిల్ అనే పేరు షర్మిల, కవితలకు శాపంగా మారిందా?" అని సరదాగా ప్రశ్నించగా, మరొక పోస్ట్ ఈ ఇద్దరు మహిళల రాజకీయ సవాళ్లను వారి భర్తల ప్రభావంతో ముడిపెట్టింది. అయితే, ఈ ఆలోచనలు వాస్తవికత కంటే ఊహాజనితమైనవి.తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా చురుకైన మహిళలు ఎదుర్కొనే సవాళ్లు తరచూ కుటుంబ నేపథ్యం, సామాజిక అంచనాలు, రాజకీయ పోటీతో ముడిపడి ఉంటాయి. షర్మిల, కవిత ఇద్దరూ బలమైన రాజకీయ కుటుంబాల నుండి వచ్చినవారు, కానీ వారి సొంత గుర్తింపు సాధించడం కోసం పోరాటం చేయాల్సి వచ్చింది. ఈ సందర్భంలో, వారి భర్తల పేరు 'అనిల్' కావడం కేవలం యాదచ్ఛికం మాత్రమే, మరియు ఈ పేరు వారి సవాళ్లకు కారణమని భావించడం ఆధార రహితం.జ్యోతిషశాస్త్రంలో, ఒక వ్యక్తి జీవితంలో సవాళ్లు గ్రహ స్థితులు, దశలు, వ్యక్తిగత కర్మపై ఆధారపడతాయి, కానీ పేరు ఒక్కటే ఈ సవాళ్లకు కారణం కాదు. అదే సమయంలో, సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి చర్చలు తరచూ రాజకీయ ఉద్దేశాలతో లేదా హాస్యం కోసం జరుగుతాయి. షర్మిల, కవిత విషయంలో, వారి సవాళు రాజకీయ ఒత్తిడులు, చట్టపరమైన సమస్యలు, మరియు కుటుంబ డైనమిక్స్ నుండి ఉద్భవించాయి, 'అనిల్' అనే పేరు నుండి కాదు

# రాజీవ్ యువవికాస్ పథకం మరింత ఆలస్యం

**హైదరాబాద్ :** రాజీవ్ యువ వికాసం స్కీమ్ అమలుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ అందజేయాల్సిన శాంక్షన్ లెటర్ల ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసింది. మరింత పూర్తి స్థాయి పరిశీలన తర్వాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు.తెలంగాణ రాజీవ్ యువ వికాసం స్కీమ్ మంజూరు పత్రాల అందజేత ప్రక్రియ వాయిదా పడింది. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన వివరాల ప్రకారం? నేటి నుంచి జూన్ 9వ తేదీ వరకు లబ్ధిదారులకు శాంక్షన్ లెటర్లను అందజేయాల్సి ఉంది. రూ. లక్షలోపు యూనిట్లకు ముందుగా ఇవ్వనున్నట్లు కూడా ప్రకటించింది. అయితే అనూహ్యంగా చివరి నిమిషంలో శాంక్షన్ లెటర్ల అందజేత ప్రక్రియపై సర్కార్ వెనక్కి తగ్గింది.రాజీవ్ యువ వికాసం స్కీమ్ కు భారీ దరఖాస్తులు వచ్చాయి. అన్ని జిల్లాల నుంచి కలిపి 16.22 లక్షల మంది అప్లికేషన్ చేసుకున్నారు. అనూహ్యమైన రీతిలో దరఖాస్తులు రావటంతో? దరఖాస్తుల పరిశీలన విషయంలో ప్రభుత్వం పలు జాగ్రత్తలను చేపట్టింది. అన్ని కోణాల్లో దరఖాస్తుదారుడి వివరాలను సేకరించే ప్రయత్నం చేసింది. విడతలవారీగా శాంక్షన్ లెటర్లను అందజేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ముందుగా రూ. లక్ష లోపు యూనిట్లను ఇచ్చేందుకు సిద్ధమైంది.భారీగా దరఖాస్తులు రావటంతో పరిశీలన ప్రక్రియ కాస్త ఇబ్బందిగానే కొనసాగింది. అయితే లబ్ధిదారుల ఎంపిక పక్కాగా ఉండాలని? అనర్హులకు దక్కవద్దనే అభిప్రాయాలు భారీగా వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయాన్ని ప్రభుత్వంలోని మంత్రులు?. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. పూర్తి స్థాయి పరిశీలన తర్వాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు. ఒక్క అనర్హుడికి కూడా స్కీమ్ అందవద్దని



స్పష్టం చేశారు. ఈ అంశంపై మంత్రివర్గ భేటీలో చర్చించి? నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. దీంతో ఇవాళ చేపట్టాల్సిన మంజూరు పత్రాల జారీ ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా పడాల్సి వచ్చింది.జూన్ 5వ తేదీన తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. ఇందులో యువ వికాసం స్కీమ్ తో పాటు మరికొన్ని స్కీమ్ లపై చర్చించనున్నారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు చివరి నిమిషంలో శాంక్షన్ లెటర్ల ప్రక్రియ వాయిదా పడటంతో? పలువురు దరఖాస్తుదారులు నిరాశకు లోనయ్యారు.ఈ స్కీమ్ కింద ఈ ఏడాదికి 5 లక్షల మంది అర్హులను(లబ్ధిదారులను) ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీని కోసం రూ.6,250 కోట్ల నిధులను కేటాయించింది. కేబినెట్ భేటీ తర్వాత? లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ముందుకుసాగటంతో పాటు శాంక్షన్ లెటర్లను అందజేసే అవకాశం ఉంది.

## ఎన్డీఏ ప్రభుత్వానికి ఏడాది ఎమ్మెల్యే సత్యప్రభ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బిఎస్వి ప్రసాద్** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, జూన్ 4: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటుట్క సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏలేశ్వరం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఆనందోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి ప్రజలకు, ఎన్డీఏ కూటమి శ్రేణులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రాష్ట్రంలో ప్రజలు రాక్షస పాలనకు స్వస్తి పలికి ప్రజాస్వామ్య పాలనకు ఆహ్వానం పలికిన సందర్భంగా నేటితో ఎన్డీఏ పాలనకు ఏడాది పూర్తయింది. ఇది ప్రజల విజయోత్సవం. ఐదేళ్ల వైఎస్ఆర్సిపి చీకటి పాలనకు తెరపడిన రోజు ఇది" అని అన్నారు. ఈ సందర్భాన్ని ప్రజలు ఆనందంగా జరుపుకుంటుంటే, వెన్నుపోటు దినం అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసనలు చేయడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి స్థానిక శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయకత్వ మార్పే మహాదశకు నాంది బాపట్లలో జనసేన సంబరాలు




**బాపట్ల, జూన్ 4 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పట్టణంలోని జనసేన నియోజకవర్గ కార్యాలయం వద్ద జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి సుపరిపాలనకు ఏడాది పూర్తి కావడాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వీర మహిళలు కళాత్మకంగా రంగవల్లులు వేసి, దీపాల కాంతుల మధ్య బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పీడ విరగడై ఏడాది నినాదంతో జరిగిన ఈ వేడుకలు అంబరాన్ని తాకాయి.ఈ కార్యక్రమంలో పిట్లవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా), లీగల్ సెల్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, సత్యనారాయణ మాస్టారు, షేక్ కరీముల్లా, కొక్కిరాల రాజేంద్ర, ఇక్కుర్తి చక్రపాణి, బడే అంకమ్మరావు, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ఉండి నియోజకవర్గంలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం ఘనంగా



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు బుధవారం పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో వెన్నుపోటు దినం సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు, పార్లమెంట్ సమన్వయకర్త గూడూరి ఉమాబాల, మాజీ క్షత్రియ కార్పొరేట్ చైర్మన్ పాతపాటి వాసు, మున్సిపల్ చైర్మన్, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర వైఎస్సార్సీపీ సీనియర్ నేతలు భారీగా పాల్గొన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ హామీల విఫలం, ప్రజలకు నెరవేరని వాగ్దానాలపై ఈ నిరసన నిర్వహించబడింది.

## టిడిపి నాయకుడి వాహన ప్రారంభానికి ఎమ్మెల్యే సత్యప్రభ హాజరు



**కాకినాడ జిల్లా( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** నూతన వాహన ప్రారంభోత్సవంవేడుకలలో ఎమ్మెల్యే ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు దాకారపు కృష్ణ నూతనంగా కొనుగోలు చేసిన బలెనో వాహనాన్ని శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పూజా కార్యక్రమాల అనంతరం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తుల అభివృద్ధి పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు.తన వాహనం ప్రారంభానికి ఎమ్మెల్యే హాజరవడంపై దాకారపు కృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్థులు, అభిమానులు, టీడీపీ శ్రేణులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చంద్రగిరి కోట ప్రాంగణంలో నందు పెద్ద ఎత్తున యోగ కార్యక్రమం నిర్వహణ

యోగా మన దైనందిన జీవితంలో ఒక భాగం కావాలి... జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

యోగాంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలి... ఎమ్మెల్యే పులివర్తి నాని

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం... తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి





**జూన్ 4, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** యోగా మన దైనందిన జీవితంలో ఒక భాగం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎంఎల్ఏ పులివర్తి నాని, తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా చరిత్ర కలిగిన చంద్రగిరి కోట నందు యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ యోగాంధ్ర-2025 శిక్షణా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ ఇతర నాయకులు అధికారులు పాల్గొని యోగాసనాలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖపట్నం లో నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని అన్నారు. నెలరోజులు పాటు యోగాపై ప్రజలకు అవగాహన, ప్రయోజనాలు వివరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొంచామని అన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ యోగ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని తెలిపారు అలాగే ప్రతి ఒక్కరు ఇంకో నలుగురికి యోగ చేయడం వల్ల ప్రయోజనాలను వివరించి వారి చేత కూడా యోగాను చేయించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలిపారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతి మనిషి ఉద్యోగరీత్యా వ్యాపార రీత్యా అధిక ఒత్తిడికి గురవుతున్నారని ఒత్తిడి వలన అనేక వ్యాధులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగ చక్కని మార్గమనితెలియజేసారు. యోగాని ప్రతి మనిషి జీవితంలో భాగం చేసుకోవాలని ప్రతిరోజు 30 నిమిషాల పాటు యోగా చేయడం వలన అనేక జబ్బులకు దూరంగా ఉండవచ్చునని తెలియజేశారు. సర్వరోగ నివారిణిగా యోగ పనిచేస్తుందని సైంటిఫిక్ గా నిరూపితమైందన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# పండగ కాదు ఈ ప్రభుత్వం సుద్ద దండగ తిరుపతి ఎంపీ

సర్వేపల్లి నియోజకవర్గం వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు మిథున్ రెడ్డి, మద్దిల గురుమూర్తి




**జూన్ 4, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** కూటమి ప్రభుత్వం మోస పూరిత హామీలను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండల కేంద్రంలో నిర్వహించిన వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపీ, మిథున్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజితతో కలిసి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటాచలం సర్వేపల్లి రోడ్డు నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమ అనంతరం ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రజలకు మోస పూరిత హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఈరోజు ప్రజలకు పండగ దినమని కూటమి నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఏద్దేవా చేశారు. ఇది పండగ చేసే ప్రభుత్వం కాదని సుద్ద దండగ ప్రభుత్వం అని ప్రజలు అనుకొంటున్నారని ఎంపీ అన్నారు. కూటమి ఇచ్చిన మోసపూరిత హామీలు రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వాన్ని దావానంలా దహిస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు అక్రమ కేసులతో వైసీపీ కార్యకర్తలని, నాయకులని వేదిస్తున్నారని, ఇలాంటి ఉడత ఊపులకు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో ప్రభుత్వ వైఫల్యలపై ఇలాంటి నిరసన కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## బాపట్లలో మొదటి దత్తతు ప్రక్రియకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు



**బాపట్ల జూన్ 4 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** అనాధ శిశువుల దత్తతు ప్రక్రియను చట్టబద్ధంగా నిర్వహించాలి కలెక్టర్ జె వెంకట మురళి జిల్లాలో అనాధ శిశువుల దత్తతు ప్రక్రియను చట్టబద్ధంగా, వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన బాలల సంక్షేమ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. శిశు గృహాల్లో ఆశ్రయం పొందుతున్న ఏడుగురు పిల్లలను తల్లిదండ్రుల ప్రేమకు జతచేయాలన్న ఉద్దేశంతో, బాపట్ల జిల్లా నుండి మొదటిసారిగా సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ ద్వారా దత్తతు ప్రక్రియ చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే బాలిక లావణ్య, బాలుడు కార్తీక్ దత్తతు కోసం కమిటీ ఆమోదం తెలిపిందని, వారికి ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించి విచారణ నివేదికను వెంటనే పంపించాలని కలెక్టర్ ఎస్పీ తుషార్ దూడిని ఫోన్‌లో ఆదేశించారు. ఈ సమావేశంలో శిశు సంక్షేమ అధికారిణి రాధా మాధవి, డాక్టర్ ఎస్. విజయమ్మ, జువెనైల్ కమిటీ ప్రొభిషన్ అధికారి సౌందర్య, డిసిపిఓ పురుషోత్తమరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత క్రీడాకారులు మట్టిలో మాణిక్యం లాంటివారు....

మంది క్రీడాకారులకు క్రీడ దుస్తులు పంపిణీ చేసిన: ఐరన్ హార్స్ సంస్థ వ్యక్తులు భరత్ , కిషోర్

**శంకర్ పల్లి:** శంకర్పల్లి మండల పరిధిలోని మోకిలా రైతు వేదికలో జరుగుతున్న వేసవి కాలపు వాలీబాల్ శిక్షణ శిబిరం 33వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ప్రముఖ కంపెనీ ఐరన్ హార్స్ సంస్థ యాజమాన్య సభ్యులు కిషోర్ మరియు భరత్ కలిసి శిబిరంలో పాల్గొంటున్న 85 మంది బాలబాలికలకు వాలీబాల్ క్రీడా దుస్తులు అందజేశారు. కిషోర్ మరియు భరత్ మోకిలాలోని లాపలోమా విల్లాస్‌లో నివసిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,మేము చిన్నప్పుడు ఇలాంటి క్రీడా శిబిరాలు, సహకారాలు లేవు. చదువు మీదే మొత్తం దృష్టి ఉండేది.

# కూటమి ప్రభుత్వం...ఇది ప్రజా ప్రభుత్వం:





జనసేన తిరుపతి రూరల్ అధ్యక్షులు వెంకట రాయల్

**జూన్ 4, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని జనసేన తిరుపతి రూరల్ అధ్యక్షులు వెంకట్ రాయల్ పేర్కొన్నారు. బుధవారం తిరుచానూరు ఫ్లైఓవర్ కూడలి వద్ద వెంకట్ రాయల్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మొదటి వార్షిక విజయోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి, కేకు కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ రాయల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అరాచక, రాక్షస పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ ను విముక్తి చేసి, సుపరిపాలన దిశగా అడుగులు పడి నేటికీ సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి మా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు తపాసి మురళి రెడ్డి, తిరుపతి రూరల్ ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, బీజేపీ విజయకుమార్, ఓటేరు చంద్రమౌళి, సమరసింహారెడ్డి, శశి రెడ్డి, యుగంధర్ రాయల్, జయకృష్ణ రాయల్ జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యా మండలి సమావేశంలో యస్వీయూ విసి






**జూన్ 4 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి (మంగళగిరి) కార్యాలయంలో ఈ రోజు రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, రిజిస్ట్రార్ లతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య మధు మూర్తి అధ్యక్షతన, ఉన్నత విద్య ముఖ్యకార్యదర్శి శ్రీ కోన శశిధర్ సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు,రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి అధికారులు వివిధ విశ్వవిద్యాలయాల పాలకులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో రాష్ట్రంలోని ఉన్నత విద్యా పరిపాలనకు సంబంధించి అనేక కీలక అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో పరిశోధనాభివృద్ధి, రీసెర్చ్ పబ్లికేషన్లు ,వాటి ప్రభావాన్ని పెంచడం, ప్రపంచ స్థాయి ర్యాంకుల ద్వారా రాష్ట్ర విశ్వవిద్యాలయాల స్థాయిని మెరుగుపరచడం,ఖాళీగా ఉన్న బోధన సిబ్బంది (ఫ్యాకల్టీ) పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయడం,విద్యా ప్రమాణాలు, అధ్యాపక శైలి, విద్యార్థుల నైపుణ్యా భివృద్ధి విషయాల్లో నూతన విధానాలు, నిరంతర శిక్షణ కార్యక్రమాలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమం ద్వారా యస్వీయూ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాలకు ప్రగతికి అవసరమైన మార్గదర్శకాలు లభించాయి. ఉపకులపతి ఆచార్య అప్పారావు సమావేశంలో యూనివర్సిటీ పరిణామాలు, ప్రతిపాదిత ప్రాజెక్టులు, నూతన విద్యా పథకాలను వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు గారు పరిపాలనా పరమైన అంశాలను సమర్ధవంతంగా వివరించారు.

## తుడా టవర్స్ త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తాం...





తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి...

**జూన్ 4, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి నడిబొడ్డున నిర్మితమవుతున్న తుడా టవర్స్ ను త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు తెలియజేశారు.. బుధవారం తుడా అధికారులతో కలిసి ఆయన తుడా టవర్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తప్పక పాటించాలని సూచించారు. అదేవిధంగా నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం జరగాలన్నారు. తుడా టవర్స్ రైల్వే స్టేషన్ బస్టాండుకు సమీపంలో ఉండడం డిమాండ్ అధికంగా ఉందని పేర్కొన్నారు. ఎక్కడ రాజీ పడకుండా నిర్ణీత గడువులోపు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్, సూపర్డెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర, డిఈ భాష, ఏ ఈ షణ్ముగం, కేపిసి కాంట్రాక్టర్ సుశీల్ ఇతర ఇంజనీర్లు పాల్గొన్నారు.

## మామండూరు తుడా లేఔట్ ను పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి...



**జూన్ 4, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** చంద్రగిరి మండలం మామండూరు తుడా లేఅవుట్ ను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు బుధవారం తుడా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ కల్పించవలసిన సౌకర్యాలపై చర్చించారు. ఇప్పటికే డ్రైనేజీ, కరెంటు, సిసి రోడ్ల సౌకర్యాలు కల్పించామని అధికారులు తెలియజేశారు. ఈ లేఔట్ నందు మొత్తం 135 ప్లాట్ లలో 12 మాత్రమే మిగిలి ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ త్వరలో నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. గవర్నమెంట్ అప్రూవల్ రాగానే మిగిలిన 12 ప్లాట్ల కు కూడా వేలం నిర్వహించలని సూచించారు. కొనుగోలుదారులు ఇల్లు నిర్మించుకోవడానికి లేఅవుట్ సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్, సూపర్డెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ల్యాండ్ అక్విజేషన్ ఆఫీసర్ సుజన,ప్లానింగ్ ఆఫీసర్ దేవీ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ ను కలిసిన ప్రణీత్ ఫౌండేషన్ ఫౌండర్



**జూన్ 4,చిత్తూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** డిసిసిబి చైర్మన్ గా ఎన్నికైన అమాస రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా చిత్తూరులోని ఆయన కార్యాలయంలో ఎడిఫై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రణీత్ పెనుమాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రణీత్ పెనుమాడు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు పాటుపడే ప్రతి కార్యకర్తను గుర్తించడంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందంజలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు టిడిపి సీనియర్ లీడర్ చెరుకూరి వసంత కుమార్ పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన డాఎంసి.ఆర్ రాజన్



**జూన్ 4,చిత్తూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** డిసిసిబి చైర్మన్ గా ఎన్నికైన అమాస రాజశేఖర్ రెడ్డి బుధవారం డిసిసిబి కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. ఈ నేపథ్యంలో మర్యాదపూర్వకంగా చిత్తూరులోని కార్యాలయంలో చిత్తూరు టిడిపి అధ్యక్షులు రాష్ట్ర వన్నియకుల కార్పొరేషన్ చైర్మన్ డా ఎం సి ఆర్ రాజన్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాఎం సి ఆర్ రాజన్ మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు పాటుపడే ప్రతి కార్యకర్తను గుర్తించడంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందంజలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు టిడిపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

# ఎన్నికలలో హామీలు ఇచ్చి ప్రజలను వెన్నుపోటు పోడవటంలో చంద్రబాబు నాయుడు కి వెన్నతో పెట్టిన విద్యా.

మాజీ ఎమ్మెల్యే వై.వేంకటరామిరెడ్డి

**గుంతకల్లు జూన్ 4 (ప్రజా జ్యోతి):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వెన్నుపోటు దినం లో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం సమన్వయ కర్త,మాజీ ఎమ్మెల్యే వై.వేంకటరామిరెడ్డి అధ్యక్షతన గుంతకల్లు పట్టణంలో వైవిఆర్ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బారి స్థాయిలో బైక్ ర్యాలి నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.వేంకట రామిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్స రం కావస్తున్న ప్రజలకు ఎటు వంటి సంక్షేమ పథకాలు అందకుండా ఉన్నాయి.ఈ యొక్క కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధాలు కోరుగా తయారై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలను విస్మరించి విస్మయాని కి గురిచేసి ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు.అలాగే హంద్రీనీవా ప్రాజెక్టుపై కపట ప్రేమకు చూపించి ప్రజలను మోసం చేస్తున్నారని హంద్రీనీ వా ప్రాజెక్టును పూర్తి చేసినటు వంటి ఘనత మా ప్రియతమ నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని,కేవలం ప్రాజెక్టుపై మోసపూరిత మాటలు చెప్పి ఆర్థికంగా లబ్ధి పొందే యోచనలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి రోజు నుండి రేట్ బుక్ పేరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులపైన దాడులు చేస్తూ,అక్రమ కేసులు పెట్టి రాజ్యాంగాన్ని తూట్లు పోడుస్తున్నారు కూటమి నాయకులు అన్నారు. రాష్ట్రం కూటమి ప్రభుత్వంలో ఎక్కడ చూసినా బేల్ట్ షాపులు ఏర్పడి, ఎమ్మార్పీ ధరలు కంటే 20,30 రూపాయలు ఏక్కువ కు అమ్మకాలు చేసి ప్రజల నుండి దోచుకుని కూటమి నాయకులు జోబులు నింపుకుంటున్నారు.ఉదయం 6గంటల నుండే మద్యం లాభిస్తూంది.రాష్ట్రంలో మద్యం ఏరులై ప్రవహిస్తుంది అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాలేంట్రి వ్యవస్థలో పనిచేస్తున్న వారిని తొలగించటం జరిగింది.





ఇప్పుడు రేషన్ బియ్యం బండ్ల ద్వారా ఇంటి వద్దకే రేషన్ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇస్తే నేడు కూటమి ప్రభుత్వం రేషన్ బండ్లు తీసేసి ప్రజలకు ఇంటి వద్దకే మద్యం ఇస్తాం అంటు న్నారు.ఎన్నికల సమయంలో కూటమి నాయకులు చేతగాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత ఆంధ్రరాష్ట్ర 5.కోట్ల మంది ప్రజలను వెన్ను పోటు పొడిచారు కూటమి నాయకులు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆంధ్రరాష్ట్రంలో మహిళలకు బలమైన చట్టాలు తేస్తాం అన్నిచోప్పి ఉదరకోట్టే ప్రసంగాలు చేసి 30 వేల మంది మహిళలు తప్పిపోయినారు అని చోప్పరు.అధికారంలోకి వచ్చి సంవత్సరం అయింది ఒక్కరూ అంటే ఒక్క మహిళ ను తేలేకపోయరు.ఇప్పుడు సనాతన ధర్మం పేరుతో రోజు కో వేషం వేస్తున్నారు.చిన్న పిల్లలు, మహిళలపైన అత్యాచారాలు జరిగిన, దాడులు జరిగిన ప్రశ్నించటా నికి పార్టీ పేట్టిన పవన్ కళ్యాణ్ నేడు మౌనంగా ఉండటం చాలా సిగ్గు చేటు అన్నారు. కూటమి ప్రభుత్వానికి రాష్ట్రం లో ఉన్న ప్రజలకు హామీలు ఇవ్వడం అధికారంలోకి వచ్చిన తరువాత వెన్నుపోటు పోవటం కూటమి ప్రభుత్వా నికి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి వెన్నతో పెట్టిన విద్యా అన్నారు.రైతులకు రైతు భరోసా లేదు,బిసీ మహిళలకు 50 సంవత్సరాలకే ఇస్తాం అన్న ఫించ్ లేదు,నిరుద్యో గులకు నిరుద్యోగ భృతి లేదు, తల్లి వందనం లేదు,విద్యార్థు లకు విద్యాదివేన,వసతి దివేన లేదు,మందుబాబులకు నన్యమైన మద్యం లేదు, ఇంటిలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క మహిళలకు ఇస్తామని చోప్పిన 1500 రూపాయలు లేదు.ఇలా అనేకమైన సూపర్ 6 హామిలు పేరు చోప్పి ప్రజలకు కూటమి నాయకులు వెన్నుపోటు పోడిచింది నిజాం కాద అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన ప్రతీ ఒక్కటి అమలు చేయకుంటే ప్రజల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ప్రతి సంవత్సరం వెన్నుపోటు దినోత్సవం మరింత పెద్ద ఏత్తున రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని తేలిప్యారు. ఈ యొక్క ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ని రాష్ట్ర ప్రజలు సాగనంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని,రానున్న రోజుల్లో మన ప్రియతమ నాయకుడు వైయస్. జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రి చేసేంతవరకు అందరం కలిసికట్టుగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి,గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ పార్సన్ భవానీ,మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రాంజినేయులు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నక్క భిమలింగప్ప,పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, కౌన్సిలర్లు,పార్టీ అనుబంధ విభాగాల నియోజకవర్గం అధ్యక్షులు, గుంతకల్లు,గుత్తి, పామిడి పట్టణ,మండల నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమాను లు,వైవిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం అష్రఫ్ ఉద్దీన్‌కు సన్మానం



**బాపట్ల జూన్ 4 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఒంగోలులో మే 31 నుంచి జూన్ 2 వరకు జరిగిన 12వ రాష్ట్ర స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో బాపట్లకు చెందిన షేక్ అష్రఫ్ ఉద్దీన్ జూనియర్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు శుభాకాంక్షలు తెలియజేశారు. అష్రఫ్‌ను బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ, మాజీ సైనికుల సంతానంలో అష్రఫ్ పతకం సాధించడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పుట్టా ఆది శేషా రెడ్డి, సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, కోఆర్డినేటర్ సుంకర శేషగిరి రావు, సలహాదారులు తోట దుర్గారావు, ఇతర సభ్యులు, సీనియర్ మాజీ సైనికులు పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని కలిసిన ఇంజనీర్ అసోసియేషన్ సభ్యులు





**జూన్ 4,తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని అసోసియేషన్ ఆఫ్ ప్లానర్స్ అండ్ ఇంజనీర్స్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని దుస్సాలవతో ఘనంగా సత్కరించారు. జూలై నెలలో తిరుపతి నగరంలో జరుగు ఇంజనీర్స్ ఎక్స్ పో లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షణ్ముగం, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, సుధాకర్ రెడ్డి, ట్రెజరర్ సందీప్, సభ్యులు బంగారయ్య, మదన గోపాల్, వసంత్, కృష్ణ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణగా శక్తి (ఎస్.ఓ.ఎస్) మొబైల్ యాప్.





విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్,** స్టాఫ్ రిపోర్టర్ రాము : ప్రజలకు శక్తి మొబైల్ యాప్ పట్ల జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్న శక్తి బృందాలు. కళాశాలలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ముఖ్య కూడళ్లును సందర్శిస్తున్న శక్తి బృందాలు. శక్తి మొబైల్ యాప్ మీ ఫోన్లులో నిక్షిప్తమైతే రక్షణగా మీకు ఒక తోడు ఉన్నట్లేనన్న జిల్లా ఎస్పీ. మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి (ఎస్.ఓ.ఎస్) మొబైల్ యాప్ను ప్రతి మహిళ, యువత తన మొబైల్ ఫోనులో డౌన్లోడు చేసుకొని, తప్పనిసరిగా రిజిస్ట్రేషను చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూన్ 4న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - మహిళల మొబైల్ ఫోనులో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా ఒక కుటుంబ సభ్యుడు మీకు తోడు ఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేసినట్లయితే క్షణాల్లో పోలీసు బృందం మీరున్న ప్రాంతానికి చేరుకొని, రక్షణగా నిలుస్తారన్నారు. మహిళల భద్రతకు పోలీసుల సేవలను సులువుగా పొందేందుకు, వారికి అవసరమైన రక్షణ చట్టాలను, పోలీసు స్టేషను ఫోను నంబర్లు, మొబైల్ యాప్ నుండే ఫిర్యాదు చేసే అవకాశం, నైట్ షెల్టర్ల వివరాలను, ఫ్యామిలి కౌన్సిలింగు, సేఫ్ ట్రావెల్, వాట్సాప్ గవర్నెన్స్ సేవలను శక్తి మొబైల్ యాప్లో నిక్షిప్తం చేసి, మొబైల్ యాప్ను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందని జిల్లా ఎస్పీ అన్నారు. ముఖ్యంగా మహిళలు ఒంటరిగా ప్రయాణించే యాప్ ని సేఫ్ ట్రావెల్ ను ఆన్ చేసుకొంటే, వారు సురక్షితంగా గమ్య స్థానంకు చేరుకొనే వరకు వారి ప్రయాణంపై పోలీసుశాఖ నిఘా పెడుతుందన్నారు. ఆపద సమయాల్లో సదరు మహిళలు పోలీసులకు సమాచారంను అందించలేని పరిస్థితుల్లో కూడా ఈ మొబైల్ యాప్ పని చేస్తుందన్నారు. అటువంటి సమయాల్లో కేవలం మొబైల్ ఫోనును గాలిలో షేక్ చేసినా, వారున్న లొకేషను, 10 సెకన్ల ఆడియో, వీడియోలు దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు చేరుతాయని, తద్వారా పోలీసులు సకాలంలో స్పందించి, కారకులైన వ్యక్తులపై చర్యలు చేపట్టి, వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. కావున, ప్రతీ మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోనులో తప్పనిసరిగా శక్తి యాప్ ను డౌన్లోడు చేసుకొని, రిజిస్ట్రేషను చేసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. మహిళలు, విద్యార్థినులు తాము ఆపదలో ఉన్నామని భావిస్తే యాప్లోని ఎస్.ఓ.ఎస్.బటన్ ప్రెస్ చేయాలన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు నైట్ షెల్టర్లులో వేచి ఉండేందుకు దగ్గరలో ఉన్న నైట్ షెల్టర్ల వివరాలు, సమీపంలోని పోలీసు స్టేషన్లు ఫోను నంబర్లు, హెల్ప్ ను నంబర్లు అందుబాటులో ఉంటాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. శక్తి బృందాలు జిల్లా వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను, బస్టాండులు, ఆర్టీసి కాంప్లెక్సులు, రైల్వే స్టేషన్లు, ముఖ్య కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ పట్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ బృందాలకు ఎస్ఐలు నాయకత్వం వహిస్తున్నారని, శక్తి టీమ్స్ మఫ్టీలో వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, యాప్ పనితీరు పట్ల అవగాహన కల్పిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## బాల్య వివాహాల నివారణకై అవగాహన కార్యక్రమం



**గుంతకల్లు జూన్ 4 (ప్రజా జ్యోతి):** పట్టణంలోనే బెంచి కొట్టాల,భాగ్యనగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం బాల్య వివాహాల నివారణ పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వైద్య అధికారిని లు డాక్టర్ అరుణ, డాక్టర్ సంజిద,హెల్త్ హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్ లు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరిత్యా విషయమని అన్నారు. ప్రజలకు బాల్య వివాహాలు, బాల్య వివాహాల నిరోధన చట్టం- 2006, టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల జరిగే నష్టాలు, పీసీ పీఎన్డీటీ చట్టం-1994 గురించి అవగాహన లు,ఇతర కారణాలతో ఆడపిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళు చేస్తున్నారని తత్ఫలితంగా వారు టీనేజీలోనే గర్భం ధరించి అనేక రకాలైన శారీరక, మానసిన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరమని ఆడ,మగ ఇద్దరూ సమానమేనన్నారు. తల్లిదండ్రులు ఆడబిడ్డలను వారసులుగా స్వీకరించినపుడే స్త్రీల నిష్పత్తి మగవారితో సమానమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ గ్రేస్ పద్మలత ఆరోగ్య కార్యకర్త ఆర్. పద్మావతి,ఆశ కార్యకర్త ఉష తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర సభ్యుల నమోదు వేగవంతం చేయాలి కలెక్టర్






**బాపట్ల జూన్ 4 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల జిల్లా యోగాంధ్ర కార్యక్రమంలో లక్ష్యంగా నిర్ణయించిన 6,31,435 సభ్యులలో ఇప్పటివరకు 5,55,218 మందిని నమోదు చేశామని, మిగిలిన సభ్యుల పేర్ల నమోదు తక్షణమే పూర్తిచేయాలని కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీక్షణ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. లక్ష్యాల అమలులో వెనుకబడిన మండలాల ఎంపీడీవోలను హెచ్చరించిన కలెక్టర్, గురువులతో సభ్యుల మ్యాపింగ్, యోగా శిక్షణ కేంద్రాల ఏర్పాటు, యాప్‌లో వివరాల నమోదు వంటి చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. యోగంపై పోటీలు నిర్వహించి, సమాచారం యాప్‌లో నమోదు చేయాలన్నారు.అలాగే, ప్రతి గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ప్రారంభించాలని, ఇంటింటికీ చెత్త సేకరణకు చర్యలు చేపట్టాలని, రెండు బకెట్ల పంపిణీ, ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాల స్థలాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఏ పీడీ శ్రీనివాసరావు, డాక్టర్ ఎస్. విజయమ్మ, విద్యాధికారి పురుషోత్తం, పంచాయతీ అధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు మీ ప్రభుత్వాన్ని మీరే ప్రశ్నించండి



వెన్నుపోటు దినం ర్యాలీలో పాలకొల్లు వైసీపీ ఇన్ చార్జ్ గుడాల గోపాలరావు

**పాలకొల్లు. ప్రజా జ్యోతి. జూన్ 4.** కూటమి ప్రభుత్వము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసినందుకు ప్రభుత్వంలోని మంత్రులు ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ గుడాల గోపాలరావు అన్నారు.రాష్ట్ర వైఎస్ఆర్ టిడిపి పిలుపుమేరకు పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో బుధవారం పాలకొల్లు నియోజకవర్గంలోని గ్రామాల నుండి వచ్చిన వైసీపీ నాయకులు కార్యకర్తలతో గాంధీ బొమ్మల వద్ద నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర జరిపారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద వైసీపీ నాయకులతో కలిపి గుడాల గోపాలరావు తహసిల్దార్ వై దుర్గా కిషోర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడాదిగా చంద్రబాబు చేస్తున్న మోసాన్ని ప్రజలకి వివరిస్తూ ఈరోజు వెన్నుపోటు దినం జరుపుతున్నామని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వము ఎన్నికలలో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వము ఎప్పుడు వేరొక పార్టీలతో కలిసి పోటీ చేయడమే కానీ సింగల్ గా పోటీ చేసి గెలవలేని తెలుగుదేశం జగన్ పై ఆరోపణలు చేయడానికి తగదన్నారు. నియోజకవర్గం గత ప్రభుత్వంలో జగన్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారని ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి వైసిపి నాయకులను కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకున్నదన్నారు. నియోజకవర్గం వైసీపీ నాయకులు గుణ్ణం నాగబాబు చెల్లెం ఆనంద ప్రకాష్ కుంచిలపల్లి విన్ స్టవ్ బాబు. . పిచ్చెట్టి కృష్ణాజి కర్రా జయ సరిత మైఖేల్ రాజు. మరపట్ల ప్రవీణ్ పి పెద్దిరాజు కొర్రపాటి వీరాస్వామి, కుమార్. దేవ రాజేష్ తాడి సునీల్ మద్దా చంద్రకళ తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాదయాత్ర లో పాల్గొన్నారు

## రజత పతకంతో - బాపట్ల పోలీస్ ఖ్యాతి ఇనుమడింప చేసిన కానిస్టేబుల్

జాతీయ స్థాయిలో రజతం దక్కించుకున్న బాపట్ల కానిస్టేబుల్ నరేంద్ర...

ఎస్పీ తుషార్ దూడి చేతుల మీదుగా సత్కారం...



**బాపట్ల జూన్ 4 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల జిల్లా కర్లపాలెం పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ వీరంకి నరేంద్ర 13వ జాతీయ స్థాయి పెన్ కాక్ సిలాట్ చాంపియన్‌షిప్,2025లో రజత పతకం సాధించాడు. మే 9 నుంచి 12 వరకు లక్నోలోని కేడి సింగ్ బాబు స్టేడియంలో ఈ పోటీలు జరిగాయి. 110 కేజీల విభాగంలో పాల్గొన్న నరేంద్ర అద్భుత ప్రదర్శనతో రెండో స్థానం దక్కించుకున్నాడు. ఈ విజయాన్ని పురస్కరించుకుని నరేంద్ర బుధవారం బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశాడు. ఎస్పీ అతడిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,క్రీడలలో ప్రతిభ కనబరిచే సిబ్బందిని ప్రోత్సహిస్తాంనరేంద్ర సాదించిన విజయంతో బాపట్ల పోలీస్ విభాగం పేరు దేశవ్యాప్తంగా ప్రతిష్ఠ పెరిగిందని తెలిపారు గతంలోనూ నరేంద్ర 2024లో నేషనల్ చాంపియన్‌షిప్‌లో కాంస్యం 2018లో అల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో కాంస్య పతకాలు గెలిచినట్లు తెలిపారు రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలోనూ నరేంద్ర విశేష ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు

# అంతా నా ఇష్టం అంటున్న ప్రైవేట్ విద్యాసంస్థలు









**అడ్డుకున్న ఎస్ఎఫ్ నాయకత్వం దాడికి దిగిన యాజమాన్యం**

**యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డీఈవోకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం..**

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** రాజాం పట్టణంలో ఉన్న అబ్యాస్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు విద్యా హక్కు చట్టానికి విరుద్ధంగా పుస్తకాలను అమ్ముతున్నారు. దీనిని అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ నాయకత్వం పై పాఠశాల యాజమాన్యం దుర్భాషలు ఆడుతూ దాడికి దిగడాన్నీ ఖండిస్తూ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఈవో మాణిక్యాల నాయుడు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి రాము, సిహెచ్. వెంకటేశులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే సరికి జిల్లా వ్యాప్తంగా పుస్తకాల వ్యాపారం తారాస్థాయికి చేరుకుందని, అధికారులు కనీసం పట్టించుకునే పాపాన పోవడం లేదని విమర్శించారు. ఎస్ఎఫ్ఐ రాజాం మండల కమిటీ ఆధ్వర్యంలో కొన్ని పాఠశాలలను తనిఖీ చేయగా పుస్తకాల అమ్మకాన్ని వారు గుర్తించారని తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో పుస్తకాల వ్యాపారం ఆపాలని, విద్యార్థుల నుంచి ఫీజుల దోపిడీ ఆపాలని కోరిన రాజాం మండల నాయకులపై అభ్యాస ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం తీవ్ర దుర్భాషలాడుతూ దాడికి దిగడాన్నీ ఎస్ఎఫ్ఐ విజయనగరం జిల్లా కమిటీగా ఖండిస్తున్నామని తెలిపారు. జూన్ 12 నుండి పాఠశాల ప్రారంభమవాల్సి ఉన్న అధికారుల అండ ఉందనే నెపంతో ఈ నెల మొదటి నుంచే అభ్యాస్ పాఠశాలలో తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సమాచారం అందుకొని ఎస్ఎఫ్ఎఐ నాయకులు తరగతులు నిర్వహణను పుస్తకాల అమ్మకాన్ని అడ్డుకున్నారని తెలిపారు. ఇదే సందర్భంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేష్ అక్కడికి వచ్చిన విద్యార్థి నాయకులపై కులం పేరుతో దూషణలకు దిగడం సిగ్గుచేటని విమర్శించారు. దళిత వర్గాలకు చెందిన నాయకులను దూషించిన కరస్పాండెంట్ రాజేష్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షులు జె. రవి కుమార్ పై పాఠశాల యాజమాన్యం భౌతిక దాడి చేయడంతో అతను తీవ్రతకు గురయ్యారని తెలిపారు. తక్షణమే నిబంధనలు తుంగలో తొక్కే ఇటువంటి అభ్యాస్ ఇంటర్నేషనల్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యాల నాయుడు గారిని కోరారు. జిల్లా వ్యాప్తంగా పుస్తకాల వ్యాపారం జరుగుతోందని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రతిరోజు వినతి పత్రాలు అందజేస్తూ పుస్తకాల అమ్మకాన్నీ అడ్డుకుంటున్న విద్యాశాఖ అధికారులు మాత్రం తమకు సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పుస్తకాలు వ్యాపారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులు అని, వారు తమ కర్తవ్యం నెరవేర్చాలని కోరారు. ప్రతి పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాఠ్యపుస్తకాలు ఎక్కడైనా కొనుక్కోవచ్చు అనే నిబంధనను అందరికీ కనబడేలా పాఠశాల నోటీస్ బోర్డు లో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## ఏడాది పాలనపై పాలకొల్లులో జనసేన సంబరాలు.




**పాలకొల్లు. జూన్, 4. ప్రజాజ్యోతి** (కొట్టి రామం)కూటమి ప్రభుత్వం ఏర్పాటై బుధవారం నాటికీ ఏడాది పూర్తి చేసుకోవడంతో పాలకొల్లులో బుధవారం సాయంత్రం స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్త లుసంబరాలు జరిపారు. కూటమి పార్టీల గుర్తులను రంగవల్లులుగా తీర్చిదిద్దారు. కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. వివిద రకాల కాంతులు వెదజల్లే బాణాసంచా ను కాల్చారు. అనంతరం నియోజకవర్గం జనసేన ఇన్ చార్జి బోణం నరసయ్య తులా రామలింగేశ్వరరావు, టీడీపీ నియోజకవర్గం నాయకులు పెచ్చెట్టి బాబు, జి వెంకటేశ్వరరావు లు కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధి, సంక్షేమం లో ముందంజ లో ఉందన్నారు. ప్రధాన మంత్రి మోదీ సహకారంతో ప్రజలకు సపరిపాలన అందించటంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సఫలీ కృతులవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చుండూరి శ్రీరంగ నాయకులు గుందుమోగుల వీరాస్వామి మైగాపుల పద్మజ లంకలపల్లి రవీంద్ర ప్రసాద్ టీడీపీ నాయకులుపీతల శ్రీనివాస్ పెండ్యాల భవానీ అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి





**ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, డాక్టర్ ఎమ్మెల్యే సుధా**

**బద్వేల్ జూన్ 4 (ప్రజా జ్యోతి న్యూస్)** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు వెన్నుపోటు దినం పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్సీ డి,సి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైఎస్ఆర్సిపి యువ నాయకులు ఆదిత్య రెడ్డి పలువురు వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో కాలనీ వైయస్సార్ సర్కిల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఏవో, తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, డాక్టర్ ఎమ్మెల్యే సుధా గారు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తురన్నారు, ప్రజలకు ఇచ్చిన హామీలలో తల్లికి వందనం, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా పథకాలు అమలకు నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## సూర్య కుమార్ కి ప్రశంసలు తెలిపిన పలువురు విశ్లేషకులు.



**పోడూరు, జూన్ 4,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్).** ఆంధ్ర రస్వత పరిషత్ నిర్వహించిన అంతర్జాల బాలల కథా సమ్మేళనం లో చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ వినిపించిన బాలల కథ పలువురి విశ్లేషకుల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ చే పాలకొల్లు లో బుధవారం సత్కరించ బడిన సూర్య కుమార్ ని బాల కథా సమ్మేళనం నిర్వాహకులు కేశిరాజు రాం ప్రసాద్, బాలల కథా రచయిత్రి గుడిపూడి రాధికా రాణి, సహస్రావధాని కడిమెళ్ళ వరప్రసాద్, మండల విద్యాశాఖాధికారులు జి.విజయ కుమార్, జి.వి. సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్రప్రసాద్ ,యం.పి.టి.సి విప్పర్తి శారద, శీలం శ్రీనివాసు, వడ్లపాటి మోహన్ రంగ, గజల్స్ కృష్ణ, బండి ప్రసాద్, లైబ్రేరియన్ వర్ధనపు శాంత కుమారి తదితరులు సూర్య కుమార్ ని అభినందించారు.

# కూటమి ప్రభుత్వం పతనం ప్రారంభమైంది






**ప్రజలను నమ్మించి చంద్రబాబు నట్టేట ముంచారు**

**ఒక్క పిలుపుతో పోటెత్తిన వైకాపా శ్రేణులు**

**మండుటెండలో కూటమి పాలనపై ప్రజా తిరుగుబాటు**

**ఏడాది పాలనలో ఒక్క పథకాన్ని అమలు చేయలేకపోయారు**

**వెన్నుపోటు నిరసన కార్యక్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం,నియోజకవర్గ ఇన్చార్జి పేరాడ తిలక్ ,వైసిపి కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు ,వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు**

**టెక్కలి , ప్రజా జ్యోతి న్యూస్ :** ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం పతనం ఆరంభమైందని మాజీ స్పీకర్ , శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం అన్నారు. వైకాపా అధినేత , రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జి పేరాడ తిలక్ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. టెక్కలి లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం , వైసిపి కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్,రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ( లక్ష్మణ రావు ),వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు, జెడ్పీటీసీ దువ్వాడ వాణి తో పాటు పార్టీ శ్రేణులు ,వివిధ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ జంక్షన్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్నుపోటు పొడవడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. సూపర్ సిక్స్ హామీలతో సహా 143 హామీలతో ప్రజలను నమ్మించి , అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది అవుతున్న ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదన్నారు. బాబు షూరిటి భవిష్యత్ కు గ్యారెంటీ అని నాడు ప్రగల్భాలు పలికిన చంద్రబాబు ప్రజల జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చారన్నారు. ఏడాదిలో లక్షల.కోట్లలో అప్పులు చేసి ఒక్క హామీని కూడా అమలు చేయకుండా నిధులు దుర్వినియోగం చేస్తూ కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం కోతల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని ,వెన్నుపోటు కు చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ మరోసారి నిరూపించుకున్నారనారు. అనంతరం పేరాడ తిలక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమం శూన్యమన్నారు. అబద్ధపు హామీలతో అధికారం చేపట్టడం చంద్రబాబు కు కొత్తేమీ కాదన్నారు. హామీలను అమలు చేయకపోగా హామీల అమలుపై ప్రశ్నించిన వారి పై కేసులు బనాయిస్తూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వైసిపి కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం పై తొలి ఏడాది లోనే పూర్తిస్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. వెన్నుపోటు దినం కార్యక్రమంతో ప్రజల్లో వ్యతిరేకత పూర్తిగా స్పష్టమైందన్నారు. వైసిపి హయంలో రాష్ట్రం అభివృద్ధి లో ముందంజలో ఉంటే కూటమి హయంలో రాష్ట్రం 25 ఏళ్ళు వెనక్కి వెల్లిందన్నారు. అమలు లోకి రాగానే ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసింది వైకాపా ప్రభుత్వమే అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్రానికి పట్టిన పీడ విడగడై ఏడాది గడిచింది



**లి బి జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర్లి**

**జూన్ 4 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** చంద్రగిరిలో జనసేన పార్టీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ ఆధ్వర్యంలో ఉదయం సంక్రాంతి, సాయంత్రం దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో సుపరిపాలన మొదలై ఏడాదైందని అన్నారు. గ్రామాలకు రహదారులు, రేషన్ సమస్యలకు పరిష్కారం, ఏనుగుల దాడులు నుంచి పంటలు, రైతుల ప్రాణాల రక్షణ కోసం కుంకీలను తీసుకువచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడవి - స్టువర్ట్‌పురంలో వర్మీ కంపోస్టు కేంద్రం సందర్శన



**బాపట్ల మండలం గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం...**

**బాపట్ల జూన్ 4 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం బాపట్ల మండలం అడవి, స్టువర్ట్‌పురం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ సభల్లో మండల అభివృద్ధి అధికారి బి. బాబురావు పారిశుధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని, వీధులలో చెత్త వేయరాదని సూచించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్టు తయారీని పరిశీలించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ సారథి, మండల రిసోర్స్ పర్సన్ శశికిరణ్, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్ల ఆధ్వర్యంలో దీపావళి, సంక్రాంతి



**బూర్జ,ప్రజా జ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల జయరాం ఆధ్వర్యంలో అన్నంపేట,సింగన్నపాలెం గ్రామాలలో దీపావళి సంక్రాంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్ల జయరాం మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం స్థాపించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు సంక్రాంతి పండుగను తలపించేలా మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే దీపావళిని తలపించేలా టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బూర్జ మండలం జనసేన పార్టీ నాయకులు సోమరాజు పవన్,డి.లక్ష్మనాయుడు,కె.చంటి, ఎం రామకృష్ణ,ఎం కోటి,జి కృష్ణా, కె హరీష్,ఎస్ ఎర్రయ్య,డి ప్రసాద్,కె గౌరినాయుడు,ఎల్ అప్పలనాయుడు,జి ఉపేంద్ర,ఎం నిఖిల్, జనసేన వీర మహిళలు ,టిడిపి నాయకులు పరిడాల శ్యామసుందర్, ఎస్.దుర్గారావు,బి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టిన వాగ్దానాలు కోన రఘుపతి విమర్శ



**బాపట్ల జూన్ 4 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రజలను మోసం చేసిన హామీలకు నిరసనగా బుధవారం బాపట్లలో వెన్నుపోటు దినం నిర్వహించారు ఈ సందర్భంగా వైసీపీ బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి నాయకత్వంలో భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టిన చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు తమ పార్టీకి పోరాట పటిమ కొత్తది కాదని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి నియోజకవర్గంలో నిరసనలు కొనసాగిస్తున్నామన్నారు ఈ కార్యక్రమం ద్వారా ప్రజల మధ్య అసత్య హామీలతో చంద్రబాబు చేసిన మోసాన్ని విపులంగా వెల్లడించామని రఘుపతి తెలిపారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పోరాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు ప్రభుత్వ వైఖరిపై ప్రతి వేదికలో ప్రజా ఒత్తిడి పెంచేలా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బిజినెస్

## ఐఫోన్ యూజర్లకు గుడ్‌న్యూస్



ఐఫోన్ 15 ధర మళ్ళీ భారీగా తగ్గింది. ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ కోట్లాది మంది కస్టమర్లకు బంపర్ ఆఫర్ ఇచ్చింది. మీరు ఇప్పుడు ఐఫోన్ 15 కొనుగోలు చేస్తే, మీరు వేల రూపాయలు ఆదా చేయగలుగుతారు. ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌ల విషయానికి వస్తే ఐఫోన్‌లు అగ్రస్థానంలో ఉన్నాయి. ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌ల కంటే ఐఫోన్‌లు ఖరీదైనవి. నేడు ఎక్కువ మంది ఐఫోన్‌లను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పుడు మీరు కూడా ఐఫోన్ కొనాలనుకుంటే మీకో శుభవార్త ఉంది. భారీ తగ్గింపుతో ఐఫోన్‌ను కొనుగోలు చేసే అవకాశం మీకు ఉంది. ఆకర్షణీయమైన తగ్గింపు ధరతో మీరు ఐఫోన్ 15ని కొనుగోలు చేయవచ్చు. ఐఫోన్ 15 ధర మళ్ళీ భారీగా తగ్గింది. ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ కోట్లాది మంది కస్టమర్లకు బంపర్ ఆఫర్ ఇచ్చింది. మీరు ఇప్పుడు ఐఫోన్ 15 కొనుగోలు చేస్తే, మీరు వేల రూపాయలు ఆదా చేయగలుగుతారు. ఐఫోన్ 15 ను ఆపిల్ 2023లో ప్రారంభించింది. దీనిలో మీరు ఫోటోగ్రఫీకి మెరుగైన కెమెరా, అధిక పనితీరు గల చిప్‌సెట్‌ను పొందుతారు. ఐఫోన్ 15 256 +దీ స్టోరేజ్ మోడల్ ప్రస్తుతం అమెజాన్‌లో రూ.79,900 కు జాబితా చేయబడింది. అమెజాన్ తన కస్టమర్లకు ఈ స్మార్ట్‌ఫోన్‌పై 13 శాతం తగ్గింపును అందిస్తోంది. ఈ ఫ్లాట్ డిస్కౌంట్ ఆఫర్ తర్వాత మీరు దీన్ని కేవలం రూ.69,200కు కొనుగోలు చేయవచ్చు. ఈ ఆఫర్‌తో మీరు రూ.10,000 కంటే ఎక్కువ ఆదా చేసుకోవచ్చు. మీరు బ్యాంక్ ఆఫర్‌లను సద్వినియోగం చేసుకుంటే, మీరు దీన్ని ఇంకా తక్కువ ధరకు కొనుగోలు చేయగలుగుతారు. ఐఫోన్ 15 కొనుగోలుపై అమెజాన్ గొప్ప ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను కూడా అందిస్తోంది. మీ దగ్గర పాత స్మార్ట్‌ఫోన్ ఉంటే, మీరు దానిని రూ.62,700 వరకు మార్పిడి చేసుకోవచ్చు. అయితే, మీరు పొందే ఎక్స్ఛేంజ్ విలువ మీ పాత ఫోన్ పని చేసే స్థితిపై ఆధారపడి ఉంటుందని మీరు గుర్తుంచుకోవాలి. ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మీరు దానిని రూ.25,000 కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు.

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై ఎలాన్ మస్క్ తీవ్ర ఆరోపణలు



అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య చెడిందనే వార్తలు గుప్పుమంటున్నా.. వేళ ఓ బిల్లు విషయమై ట్రంప్‌పై మస్క్ విమర్శలు గుప్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇద్దరు మిత్రులు కూడా బద్ధ శత్రువులుగా మారిపోతున్నారు. అధ్యక్షుడు ట్రంప్‌పై ఎలాన్ మస్క్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ది ఒన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. అమెరికా ఆర్థిక వ్యవస్థకు భారంగా మారుతుందన్న మస్క్.. అమెరికా దివాళా తీయడం ఖాయడం పేర్కొన్నారు. 'ట్రంప్ బిగ్, బ్యూటిఫుల్ బిల్'పై మస్క్ ఈ వ్యాఖ్యలు చేయడం తొలిసారి కాదు. గతంలో ఇదే బిల్లును విమర్శించారు మస్క్. ఈ బిల్లు ఇప్పటికే భారీగా ఉన్న లోటు బడ్జెట్ 2.5 ట్రిలియన్‌కు పెంచుతుందని.. అమెరికన్ కాంగ్రెస్ దేశాన్ని దివాళా తీసే దిశాగా ప్రయత్నాలు తీసుకుంటుందని ఎలాన్ మస్క్ ఆరోపించారు. అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న వరుస నిర్ణయాలను విభేదించిన ఎలాన్ మస్క్‌కు డోజ్ నుంచి బయటకు వచ్చారు. అయితే, ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల్ని విభేదించడమే కాకుండా అధ్యక్షుడిపైనా విమర్శలు గుప్పించారు ఎలాన్ మస్క్. అయితే, వైట్ హౌస్ మాత్రం దీనిపై పెద్దగా స్పందించలేదు. ఈ బిల్లుపై మస్క్ నిర్ణయం ఏంటో ట్రంప్‌కు తెలిసినా అధ్యక్షుడి అభిప్రాయాన్ని మార్చలేదన్నారు వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలైన్ లెవిట్.

# చిన్న చేపలను కాదు.. తిమింగలాలను పట్టుకోండి



తాను రెండు కేసులను గమనించాను. మీరు వాటిని ముగింపునకు తీసుకెళ్లే వరకు నేను వేచి ఉన్నాను. ఈ ముగింపు అంటే మొదట, దోషులను శిక్షించాలి. రెండవది కేసు సూత్రధారిని కనుగొనాలి" అని సూచించారు. దానిపై తగిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను నిర్మూలించడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్న నిర్మలా సీతారామన్.., స్మగ్లింగ్ సిండికేట్‌ల సూత్రధారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఐ=× అధికారులను కోరారు. తక్కువ స్థాయి స్మగ్లింగ్ కార్యకర్తలను పట్టుకోవడంతో సంతృప్తి చెందడానికి బదులుగా, నేరానికి మూలకారణాన్ని కనుగొని కేసును ముగింపునకు తీసుకురావాలని నిర్మలా సీతారామన్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులకు చెప్పారు. ఇక్కడ, అక్కడ కేసులను గుర్తించడం మాత్రమే కాదు, మొత్తం నెట్‌వర్క్‌ను ఛేదించడమే లక్ష్యం కావాలి. నేను ఈ విషయాన్ని చాలాసార్లు చెప్పాను. మీరు చిన్న చేపలను పట్టుకోవడంలో అర్థం లేదు. మన ఫిషింగ్ లైన్ పట్టలేని పెద్ద తిమింగలాలు ఉన్నాయి" అని డిఆర్ఐ కొత్త ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి అన్నారు. మనం మొత్తం స్మగ్లింగ్ గొలుసును ఒక విలువ గొలుసులాగా ట్రాక్ చేసి చర్య తీసుకోవాలి. ఇది అంత సులభం కాదు, కానీ మనం అంత లోతుగా వెళ్లాలి. కొన్ని స్మగ్లింగ్ కార్యకలాపాలను గుర్తించి ఆపడంలో మేము చాలా తెలివిగా వ్యవహరించాము. కానీ ఆ కేసులను సరిగ్గా అనుసరించడానికి మేము ఇబ్బంది పడుతున్నాము." తాను రెండు కేసులను గమనించాను. మీరు వాటిని ముగింపునకు తీసుకెళ్లే వరకు నేను వేచి ఉన్నాను. ఈ ముగింపు అంటే మొదట, దోషులను శిక్షించాలి. రెండవది కేసు సూత్రధారిని కనుగొనాలి" అని సూచించారు. "స్మగ్లింగ్ బయటపడినప్పుడు దాన్ని ఆపడం, దానిపై తగిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఇది భయంతో చట్టాన్ని పాటిం చడం కంటే చట్టాన్ని గౌరవించి దానిని అనుసరించడానికి ప్రజలను ప్రోత్సహిస్తుంది" అని నిర్మలా సీతారామన్ ఐ=× అధికారులతో అన్నారు. ఒక చిన్న కేసును దర్యాప్తు చేస్తున్నప్పు డు పెద్ద కేసుగా దృష్టిలో ఉంచుకోండి. ఒక సంస్థ, ఒక వ్యక్తి, వారి ప్రవర్తన విధానాల గురించి అందుబాటులో ఉన్న అన్ని సమాచారాన్ని ఉపయోగించి దర్యాప్తు చేయండని అన్నారు.

### భారత్‌లో పన్నుల భారం ఎక్కువ

## ఎయిర్‌పోర్టు చార్జీలూ ఎక్కువే




భారత విమానయాన రంగం పై ప్రభుత్వం వి?ధిస్తున్న పన్నులపై ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ) ఆందోళన వ్యక్తం చేసింది. పన్నుల నిర్వచనంలోనూ స్పష్టత లేకుండా పోతోందని ఐఏటీఏ వార్షిక సదస్సుకు హాజరైన ఐఏటీఏ డైరెక్టర్ జనరల్ విల్లీ వాల్ష్ తెలిపారు. ఈ విషయంలో స్పష్టత ఏర్పడితే తప్ప భారత్‌లో విమానయాన రంగం తన శక్తికి తగ్గట్టు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందే అవకాశం లేదని స్పష్టం చేశారు. భారత విమానాశ్రయాల్లో వసూలు చేస్తున్న చార్జీలపైనా వాల్ష్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలో మరే దేశంలోనూ భారత ఎయిర్‌పోర్టుల్లో ఉన్నన్ని చార్జీలు లేవన్నారు. ఈ చార్జీలు విమానయాన సంస్థలకు భారం కాని స్థాయిలో ఉండాలన్నారు. ఇన్ని సమస్యలు ఉన్నా భారత్‌లో విమాన యాన రంగం వేగంగా విస్తరిస్తోందన్నారు. ఈ విషయంలో భారత్ త్వరలోనే చైనాను మించిపోతుందని వాల్ష్ స్పష్టం చేశారు. విమానయానానికి సంబంధించి భారత్ అద్భుత అవకాశాల గని అని బ్రిటన్ కేంద్రంగా పనిచేసే వర్జిన్ అట్లాంటిక్ విమానయాన సంస్థ తెలిపింది. భారత–బ్రిటన్ ఎఫ్‌టీఏ నేపథ్యంలో సరుకు రవాణ కోసం భారత్‌కు మరిన్ని విమాన సర్వీసు ప్రారంభించబోతున్నట్టు ఆ సంస్థ సీఈఓ షాయ్ వీస్ చెప్పారు. అమెరికా తర్వాత ప్రస్తుతం భారత్ తమకు అతిపెద్ద మార్కెట్ అన్నారు. భారత్ నుంచి ప్రస్తుతం ఏటా తమ విమానాల ద్వారా 10 లక్షల మంది ప్రయాణిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. తన సాంకేతిక వ్యవస్థలను ఏఐ ఆధారిత సొల్యూషన్స్‌తో ఆధునీకరించేం దుకు వర్జిన్ అట్లాంటిక్ సంస్థ టీసీఎసతో ఐఏటీఏ సదస్సు సందర్భంగా ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్య ఒప్పందం ఏడేళ్ల పాటు అమల్లో ఉంటుంది.

## జీఎస్టీ జరిమానా కట్టాల్సిందే

తనపై విధించిన రూ.273.50 కోట్ల జీఎస్టీ జరిమానాను సవాలు చేస్తూ పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్ట్ తోసిపుచ్చింది. క్రిమి నల్ విచారణ తర్వాతే ఇలాంటి జరిమా నాలు విధించాలన్న పతంజలి వాదనతో న్యాయమూర్తులు శేఖర్ బి. సరాఫ్, విపిన్ చంద్ర దీక్షిత్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఏకీభవించ లేదు. క్రిమినల్ కోర్టు విచారణ అవసరం లేకుండానే సివిల్ వ్యాజ్యం ద్వారా జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 122 కింద పన్ను అధికారులు జరిమానాలు విధించవచ్చునని బెంచ్ తేల్చి చెప్పింది. జీఎస్టీ జరిమానా ప్రొసీడింగ్స్‌కు సివిల్ స్వభావం ఉన్నదని, కాబట్టి వాటిపై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవచ్చునని వివరణ ఇచ్చింది. పతంజలి ఆయుర్వేదిక్ లిమిటెడ్‌కు హరిద్వార్ (ఉత్తరాఖండ్), సోనీపట్ (హర్యానా), అహ్మద్‌నగర్ (మహారాష్ట్ర)లో తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఈ సంస్థల లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నాయంటూ అధికారులకు సమాచారం అందడంతో దర్యాప్తు జరిపారు. వస్తువులను సరఫరా చేయకుండా కేవలం కాగితాలపై పన్ను ఇన్వాయిస్‌లు చూపిందంటూ దర్యాప్తు సందర్భంగా ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఘజియాబాద్‌కు చెందిన జీఎస్టీ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ (డీజీజీఐ) గత సంవత్సరం ఏప్రిల్ 19న పతంజలి ఆయుర్వేద్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చారు. జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 122 (1) కింద రూ.273.51 కోట్ల జరిమానాను అందులో ప్రతిపాదించారు. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి 10న జారీ చేసిన ఉత్తర్వు ద్వారా పన్ను డిమాండ్లను ఉపసంహరించుకున్నారు.

# టీమిండియాతో సిరీస్.. ఇంగ్లండ్‌ను వెంటాడుతున్న బౌలింగ్ కష్టాలు!




ఇంగ్లండ్ జట్టుకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. టీమిండియాతో ఐదు టెస్టుల సిరీస్‌ను విజయంతో ఆరంభించాలనే కసితో ఉన్న ఆతిథ్య జట్టుకు బౌలింగ్ కష్టాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పేసర్ మార్క్‌వుడ్, జోఫ్రా ఆర్చర్ గాయపడ్డారు. క్రిస్ వోక్స్ సైతం ఫిట్‌నెస్ కోసం నానా పాట్లు పడుతున్నాడు. అంతలోనే యువ పేసర్ గస్ అట్కిన్సన్ సైతం గాయం పడ్డాడు. దాంతో ఇండియాతో ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. కండరాల గాయంతో బాధపడతున్న ఈ స్పీడ్‌స్టర్ కోలుకునేందుకు సమయం పట్టడనుంది. సో.. జూన్ 20 మొదలయ్యే మొదటి టెస్టులో అతడు ఆడడం దాదాపు అసాధ్యమే. 'యువ పేసర్ గస్ అట్కిన్సన్ కుడి కాలి తొడకండరాల గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. అతడు ఇండియాతో జూన్ 20న జరుగబోయే తొలి టెస్టుకు దూరమయ్యే అవకాశముంద'ని ఇంగ్లండ్ బోర్డు తెలిపింది. స్వదేశంలో జింబాబ్వేతో జరిగిన ఏకైక టెస్టులో అట్కిన్సన్ గాయపడ్డాడు. దాంతో.. అతడు వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఇప్పుడు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌లో భాగంగా టీమిండియాతో సిరీస్‌కు అతడు అందుబాటులో ఉండకపోవచ్చు. ఒకవేళ తొలి టెస్టులోపు అట్కిన్సన్ కోలుకొని, ఫిట్‌నెస్ సాధించకుంటే ఇంగ్లండ్‌కు వైవిధ్యమైన పేస్ బౌలర్ కొరత ఏర్పడనుంది. నిరుడు వేసవిలో అరంగేట్రం చేసిన అట్కిన్సన్ 12 మ్యాచుల్లోనే 55 వికెట్లు పడగొట్టాడు.

**గిల్ సారథ్యంలో..**

శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు జూన్‌లో ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. లీడ్స్‌లోని హెడింగ్లే మైదానంలో జూన్ 20న ఇరుజట్ల మధ్య తొలి టెస్టుతో సిరీస్ మొదలవ్వనుంది. జూలై 2న రెండో టెస్టు, జూలై 10న మూడోది, జూలై 23న నాలుగో మ్యాచ్, జూలై 31న ఐదో టెస్టులో భారత్, ఇంగ్లండ్ తలపడుతాయి. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025–27 సైకిల్‌లో ఇరుజట్లకు ఇదే మొదటి సిరీస్. కాబట్టి.. ఇరుజట్లు విజయం కోసం తమ అస్త్రాలను ఉపయోగించనున్నాయి. సిరీస్ కొల్లగొట్టేందుకు సర్వశక్తులు ఒడ్డనున్నాయి. కోహ్లీ, రోహిత్, అశ్విన్ వంటి సీనియర్లు వీడ్కోలు పలికిన నేపథ్యంలో.. కుర్రాళ్లతో నిండిన జట్టును గిల్ ఎలా నడిపిస్తాడు అనేది ఆసక్తికరంగా మారనుంది.

# చైనాలో ఆసియా కప్.. ట్రోఫీ విజేతకే వరల్డ్ కప్ బెర్తు!




మహిళల ఆసియా కప్ హాకీ టోర్నమెంట్ షెడ్యూల్ విడుదలైంది. చైనాలోని హంగ్జౌ వేదికగా సెప్టెంబర్ 5 నుంచి ఈ మెగా టోర్నీ షురూ కానుంది. 10 రోజుల పాటు జరుగనున్న ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. గ్రూప్ బీలో చోటు దక్కించుకున్న భారత జట్టు తొలి పోరులో థాయ్‌లాండ్‌ను ఢీ కొట్టనుందని బుధవారం హాకీ ఇండియా వెల్లడించింది. గత ఎడిషన్‌లో కాంస్యం కొల్లగొట్టిన టీమిండియా ఈసారి పసిడిపై గురి పెట్టింది. మరో విషయం ఏంటంటే.. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన జట్టు 2026 మహిళల ఎఫ్ఐహెచ్ వరల్డ్ కప్ పోటీలకు నేరుగా అర్హత సాధించనుంది. సో.. భారత జట్టు ఈ ఈవెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేయాలనే కసితో ఉంది.

**సెప్టెంబర్ 6న జపాన్‌తో..**

ఆసియా కప్ పోటీలకు అర్హత సాధించిన జట్లను గ్రూప్ ఏ, గ్రూప్ బీలుగా విభజించారు నిర్వాహకులు. పూల్ %-% ఏ లో చైనా, కొరియా, మలేషియా, చైనీస్ తైపీ జట్లకు చోటు దక్కింది. పూల్ %-% బీలో భారత్, జపాన్, సింగపూర్, థాయ్‌లాండ్ జట్లు ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో భారత జట్టు థాయ్‌లాండ్‌తో తలపడనుంది. సెప్టెంబర్ 6న డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్, సెప్టెంబర్ 8న సింగపూర్‌తో అమీతుమీ తేల్చుకోనుంది టీమిండియా. 'పూల్ బీలో డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్‌తో మ్యాచ్ మాకు పెద్ద సవాలే. కానీ, ఆరంభంలోనే కఠిన ప్రత్యర్థిని ఎదుర్కోవడం ద్వారా మా క్రీడాకారిణుల నైపుణ్యాలు మెరుగుపడతాయి. ప్రస్తుతానికి బాగా ఆడడంపైనా, క్రమశిక్షణతో ఉండడం మీద మాత్రమే మేము దృష్టి పెడుతున్నాం. ఒక్కో మ్యాచ్ గెలుస్తూ ముందుకు సాగాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఫైనల్‌కు చేరడంతో పాటు ట్రోఫీ గెలవాలనే కసితో ఉన్నాం. తద్వారా 2026 మహిళల ఎఫ్ఐహెచ్ వరల్డ్ కప్ పోటీలకు అర్హత సాధించాలనేది మా ప్రధాన ఉద్దేశం' అని భారత సారథి సలీమా టెటే వెల్లడించింది. 2017లో చివరిసారిగా భారత జట్టు ఆసియా కప్ విజేతగా నిలిచింది.

# స్పోర్ట్స్

## ఆర్సీబీ విజయోత్సవంలో పెను విషాదం?.. ఏడుగురి దుర్మరణం





బెంగళూరులో జరుగుతున్న ఆర్సీబీ విజయోత్సవ సంబురాల్లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆటగాళ్ల సన్మాన కార్యక్రమం జరగాల్సిన చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరగగడంతో ఏడుగురు మృతి చెందినట్లు తెలుస్తుంది. పదుల సంఖ్యలో గాయపడ్డారని సమాచారం. ఇంకా పలువురి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తుంది. స్టేడియంలోకి ఒక్కసారిగా భారీ సంఖ్యలో అభిమానులు దూసుకురావడంతో ఈ ప్రమాదం? సంభవించినట్లు స్థానికులు చెబుతున్నారు. జనాలను అదుపు చేసే క్రమంలో పోలీసులు లాఠీఛార్జ్ చేశారని తెలుస్తుంది. స్టేడియం బయట విషాద ఛాయలు అలుముకున్నా లోపల ఆటగాళ్ల సన్మాన కార్యక్రమం మాత్రం యధాతథంగా కొనసాగింది. ఆర్సీబీ ఆటగాళ్లంతా వేదికపై వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిద్దరామయ్య చేతుల మీదుగానే ఆటగాళ్లను సన్మానం జరగాల్సి ఉంది. 18 ఏళ్ల తమ ఐపీఎల్ టైటిల్ కలను సాకారం చేసినందుకు గాను ఆర్సీబీ ఆటగాళ్లకు ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. తొలుత ఆర్సీబీ యాజమాన్యం ఓపెన్ టాప్ బస్‌లో విక్టరీ పరేడ్‌ను ప్లాన్ చేసింది. అయితే ఈ సమస్యలను ముందే ఊహించి పోలీసులు విక్టరీ పరేడ్‌కు అనుమతి నిరాకరించారు. అయినా అభిమానులు ఆటగాళ్ల సన్మాక కార్యక్రమం జరగాల్సిన చిన్నస్వామి స్టేడియం వద్దకు భారీగా చేరుకున్నారు. అభిమానులు ఈ స్థాయిలో తరలి రావడంతో పోలీసులు కంట్రోల్ చేయలేకపోయారు. లాఠీచార్జ్ చేయడంతో పరిస్థితి అదుపు తప్పినట్లు తెలుస్తుంది. కాగా, 18 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆర్సీబీ ఐపీఎల్ ఛాంపియన్‌గా అవతరించింది. నిన్న (జూన్ 3) జరిగిన 2025 సీజన్ ఫైనల్లో ఆ జట్టు పంజాబ్ కింగ్స్‌పై 6 పరుగుల తేడాతో విజయం సాధించి, తొలిసారి టైటిల్‌ను కైవసం చేసుకుంది. 18 సీజన్ల ప్రస్థానంలో నాలుగు సార్లు ఫైనల్‌కు చేరిన ఆర్సీబీ నాలుగో ప్రయత్నంలో టైటిల్ కలను సాకారం చేసుకుంది. ఈ టైటిల్ కోసం ఆర్సీబీ స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి కూడా 18 సీజన్లు వేచి చూడాల్సి వచ్చింది. 18 ఏళ్లుగా ఆర్సీబీకే ప్రాతినిధ్యం వహిస్తున్న విరాట్ ఎట్టకేలకు 18వ ఎడిషన్‌లో టైటిల్ కలను సాకారం చేసుకున్నాడు. ప్రతి సీజన్‌కు ముందు ఆర్సీబీ అభిమానులు ఈ సాలా కప్ నమదే అంటూ ఎదురుచూసేవారు. ఎట్టకేలకు వారి కల కూడా 18వ ప్రయత్నంలో సాకారమైంది.





## బన్నీ వాస్‌తో చేతులు కలిపిన ప్రియదర్శి.. 'మిత్రమండలి' అంటూ కొత్త ప్రయాణం

'బలగం', 'కోర్టు', 'సారంగపాణి జాతకం' వంటి చిత్రాలతో నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ప్రియదర్శి ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బాధ్యతల నుంచి విరామం తీసుకున్న నిర్మాత బన్నీ వాస్, తన సొంత బ్యానర్ బన్నీ వాస్ వర్క్స్‌ని ప్రారంభించి, దానిలో మొదటి సినిమాగా ఒక కొత్త ఎంటర్‌టైనర్‌ను నిర్మించబోతున్నారు. ఈ చిత్రానికి మిత్రమండలి అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ చిత్రంలో కథానాయకుడిగా నటిస్తున్నాడు ప్రియదర్శి. ఈ మూవీకి సంబంధించి అప్‌డేట్‌ను త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఈ సినిమాను బన్నీ వాస్‌తో పాటు, 'హాయ్ నాన్న' ఫేమ్ ఐరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సప్త అశ్వ క్రియేషన్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మించబోతున్నాయి. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాతో ఎస్ విజయేంద్రను దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందించబోతున్నాడు.



## అప్పుడు నాతో అసభ్యంగా.. ఇప్పుడు స్టార్ డైరెక్టర్‌గా చెలామణీ

తెలుగు సినిమా ఇండస్ట్రీ.. పైకి కనిపించేంత అందంగా అయితే ఉండదు. ఎప్పటికప్పుడు పలువురు యంగ్ హీరోయిన్లు, యువతులు.. తమకు ఎదురైన చేదు అనుభవాల్ని బయటపెడుతుంటారు. శారీరకంగా ఎంతలా ఇబ్బంది పడ్డామనే విషయాన్ని చెబుతుంటారు. ఇప్పుడు కూడా మోడల్ కమ్ నటి అయిన మౌనీషా చౌదరి.. ఓ తెలుగు దర్శకుడి వల్ల తాను ఇబ్బంది పడిన విషయాన్ని బయటపెట్టింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దీని గురించి పంచుకుంది. 'టాలీవుడ్‌కి చెందిన ఓ దర్శకుడు.. నాకు ఫోన్ చేసి ఆయన తీస్తున్న సినిమాలో నటించమని కోరాడు. అవకాశం ఇస్తానని కూడా చెప్పాడు. నాకు ఆ మూవీలో నటించడం ఇష్టం లేదు. ఇదే ఆయనకు చెప్పినా సరే వినకుండా నా తొడల సైజ్(కొలతల) గురించి అడిగి ఇబ్బంది పెట్టాడు. అసలు సినిమా అవకాశానికి, దానికి సంబంధం ఏంటి? ప్రస్తుతం ఆ దర్శకుడు స్టార్ అయిపోయాడు. పెద్ద పెద్ద యాక్టర్స్‌తో మూవీస్ చేస్తున్నాడు' అని మౌనీషా చౌదరి చెప్పుకొచ్చింది. మోడల్‌గా గుర్తింపు తెచ్చుకున్న మౌనీషా చౌదరి.. ప్రస్తుతం అమెరికాలోని ఉతాలో ఉంటుంది. 2016లో 'మిస్ ఆసియా ఉతా'గా కిరీటం గెలుచుకుంది. స్నో అక్కగా గుర్తింపు తెచ్చుకున్న ఈమెకు ఇన్ స్టాలో మంచి ఫాలోయింగ్ ఉంది. రీసెంట్‌గానే అమెరికా వెళ్లిన మంచు విష్ణుతో కలిసి 'కన్నప్ప' టూర్‌లో పాల్గొంది. సినిమాను ప్రమోట్ కూడా చేసింది. అలాంటి ఈమె.. తనకెదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని బయటపెట్టింది. కానీ సదరు దర్శకుడు పేరేంటి అనేది మాత్రం చెప్పలేదు.




## లక్ష్మీ నరసింహ రీ రిలీజ్.. ట్రైలర్ ఆగయా!

టాలీవుడ్ కొద్దికాలంగా రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తోంది. ఇటీవల మహేశ్ బాబు నటించిన ఖలేజా విడుదల కాగా.. బాక్సాఫీస్ వద్ద కళ్ల చెదిరే కలెక్షన్స్ రాబట్టింది. ఈ నేపథ్యంలో నందమూరి బాలకృష్ణ, ఆసిన్ జంటగా నటించిన సూపర్ హిట్ మూవీ లక్ష్మీ నరసింహ సైతం బిగ్ స్క్రీన్‌పై సందడి చేయనుంది. ఈనెల 10న బాలయ్య బర్త్ డే కావడంతో రెండు ముందుగానే ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నారు. ఈ బ్లాక్‌బస్టర్ మూవీని జూన్ 8న థియేటర్లలో రీ రిలీజ్ చేస్తున్నారు ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ మూవీ రీ రిలీజ్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. కాగా.. 200లో వచ్చిన ఈచిత్రానికి జయంత్ సి. పరాన్జీ దర్శకత్వం వహించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ మూవీ శ్రీ సాయి గణేష్ ప్రొడక్షన్స్ పతాకంపై బెల్లంకొండ సురేశ్ నిర్మించారు. ఈ సూపర్ హిట్ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు.



## ఆ హీరోయిన్ అంటే నాకు పిచ్చి.. ఆమెతో నటించాలని ఉంది

సినీప్రియులు అత్యధికంగా ఇష్టపడే సౌత్ హీరోలలో దుల్కర్ సల్మాన్ ఒకరు. ఎన్నో హిట్ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ స్టార్ హీరో.. ఇప్పుడు లక్కీ భాస్కర్ సినిమాతో మరో విజయాన్ని అందుకున్నాడు. డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాకు అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా వసూల్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇదెలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దుల్కర్ సల్మాన్ తన కెరీర్ గురించి కాకుండానే పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అలాగే తనకు ఓ హీరోయిన్ తో నటించాలని ఉందని వెల్లడించారు. ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ అందాల తార కాజోల్. ఎన్నో హిట్ చిత్రాల్లో కాజోల్ తన పాత్రలకు ప్రాణం పోసిన తీరు ఎంతో అందంగా ఉంటుందని తెలిపాడు దుల్కర్. కాజోల్ పోషించే పాత్రలకు అన్ని భావోద్వేగాలను ప్రేక్షకులు నిజంగా అర్థం చేసుకోగలరని అన్నారు. 'నాకు కాజోల్‌తో నటించాలని ఉంది. ప్రతి సినిమాలో ఆమె పాత్రలను చూపించిన తీరు అద్భుతం. తన పాత్రలకు ఎంత అందంగా జీవం పోస్తుంది. ప్రేక్షకులు తమ ప్రతి కథలోని భావోద్వేగాలను సరిగ్గా అర్థం చేసుకోగలరు. ఆమె నవ్వితే గుండెల్లో నుంచి నవ్వినట్లుగా అనిపిస్తుంది. ఇక ఆమె ఏడ్చే పాత్రలు అదే ఎమోషనల్ రోల్స్ చేస్తే నిజంగానే జరిగిందా అన్నట్లుగా కనిపిస్తుంది. ఆమె పాత్రలను అంత చిత్తశుద్ధితో పోషిస్తుంది ' అన్నారు దుల్కర్ సల్మాన్.




## బిగ్‌బాస్ ఫేమ్ గౌతమ్ కృష్ణ కొత్త మూవీ

బిగ్ బాస్ 7 కంటెస్టెంట్ గౌతమ్ కృష్ణ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం 'సోలో బాయ్'. ఈ చిత్రంలో శ్వేతా అవస్తి, రమ్య పసుపులేటి హీరోయిన్లుగా నటించారు. నవీన్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ పై సతీష్ కుమార్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. వచ్చేనెల 4వ తేదీన థియేటర్లలో సందడి చేయనుందని ప్రకటించారు. బిగ్‌బాస్‌తో ఫేమ్ తెచ్చుకున్న గౌతమ్ కృష్ణ హీరోగా అభిమానులను అలరించనున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఈ కథ చాలా కొత్తగా అనిపించి, ఈ సినిమాను నిర్మించినట్లు డైరెక్టర్ నవీన్ అన్నారు. ఈ చిత్రం కచ్చితంగా అందరికి నచ్చుతుందని తెలిపారు. కాగా.. గౌతమ్ కృష్ణ గతంలో ఆకాశవీధుల్లో అనే చిత్రంలో నటించారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పడిపోయానే సఖి అనే లిరికల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ చిత్రంలో పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, డాక్టర్ భద్రం, అరుణ్ కుమార్, ఆర్కే మామ, షఫీ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు జుడా సంధి సంగీతమందించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com